# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 8, జూన్ 2023 | 16 పేజీలు


## పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం



2లో...

- రేషన్ డీలర్ల సమస్యలన్నింటిని పరిష్కారిస్తాం
- గౌరవ భృతి, కమిషన్ పెంపు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం
- కరోనా క్లిష్ట సమయంలో రేషన్ పంపిణీ చేశారు
- సమ్మె ఆలోచన విరమించి రేషన్ పంపిణీ చేయడం శుభ పరిణామం
- అన్ని జిల్లాల రేషన్ డీలర్ల అధ్యక్షులు, సంఘం నేతలతో సమావేశమైన మంత్రి గంగుల

గ్రూప్ I ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు 16లో..

## అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలి

- వేములవాడ క్షేత్ర పర్యటనలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణ పరిధిలో ప్రగతిలో ఉన్న పనులను పూర్తిచేసి ప్రారంభానికి సిద్దంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన వేములవాడ పట్టణంలో మున్సిపల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి పట్టణంలో ప్రగతిలో ఉన్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి , అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటగా నంది కమాన్ జంక్షన్ అభివృద్ధి పనులను, ప్లాజా, డివైడర్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.


WANTED TEACHERS

Lecture's And High School Teacher's

We Require well experienced and dedicated lectures & Teachers for college & school (English Medium only)

Note: ITI INSTRUCTOR FOR ELECTRICIAN

Interview : 08-06-2023 - 10-06-23

(Wenesday to Friday), Timeings: 9.00 AM to 3.00 PM

Venue:

GEETHANJALI HIGH SCHOOL

Shantinagar, Peddapalli

Cell: 9866187964, 7989104812


















# పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

మొదటి పేజి తురువాయి..



కరీంనగర్ ప్రభాతవార్త: మంగళవారం జరిపిన చర్చలతో ప్రభుత్వంపై నమ్మకం ఉంచి సమ్మె ఆలోచన విరమించి పేదలకు రేషన్ పంపిణీ చేయడం శుభపరిణామం అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం సివిల్ సప్లైస్ భవన్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సంఘాల ప్రతినిధులతో వారి విజ్ఞప్తి మేరకు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలను వారికి వివరించారు. పేదల ఆకలిని తీర్చడమే సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని వారికి వివరించారు. ప్రజల్లో భాగమైన రేషన్ డీలర్లు కరోనా వంటి సంక్షోభ సమయంలో సేవలందించారని కొనియాడిన మంత్రి వారి సమస్యలన్ని పరిష్కారం దిశలో ఉన్నాయని భరోసానిచ్చారు. ముఖ్య డిమాండ్లైన గౌరవ భృతి, కమిషన్ పెంపు విషయాల్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. మంత్రి స్పష్టమైన హామీతో అన్న జిల్లాల రేషన్ డీలర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, కమిషనర్ వి.అనిల్‌కుమార్, ఛీఫ్ రేషనింగ్ ఆఫీసర్ బాలమాయాదేవి, ఇతర ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల రేషన్ డీలర్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంఘాల నేతలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవం

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సరణల నడుమ ఉదయం పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనగావించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం డప్పుచప్పుల్లతో గ్రామంలో ప్రతీ ఇంటి నుండి మహిళలు భోనాలను అమ్మవారికి నైవేద్యంగా తీసుకువెళ్లారు. ఈనెల 5 నుండి 7 తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. విగ్రహదాత మూడెత్తుల మల్లేష్ యాదవ్ విగ్రహాన్ని అందించగా, మహా అన్నదాన కార్యక్రమాన్ని మైలగాని కిరణ్ ఏర్పాటుచేశారు. మిగతా భక్తులు వివిధ రూపాలలో తమకు తోచిన విధంగా పోచమ్మ తల్లికి కానుకలను సమర్పించుకున్నారు. గ్రామ సర్పంచ్ బూస ఆది లక్ష్మీ, పాలక మండలి సభ్యులు ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించారు. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూస ఆదిలక్ష్మీ, వార్డు సభ్యులు మద్దూరి కోమల, పెండ్లి సతీష్, అరెల్లి సునిత, గౌడ కోమల, కేతిరి మానస, చిదురాల నగేష్‌గుప్తా, పంజాల చక్రపాణి, అరెల్లి వనిత, కటంగూరి రంగారెడ్డి, బండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో సాగు, తాగు నీటికి డోకా లేదు

**- తెలంగాణ సాగునీటి రంగంలో నవశకం**
**- నీటి రంగంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం**
**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సాగు,తాగునీటికి డోకాలేదని నీటిరంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఇది ఒక నవశకమని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుదవారం సాగునీటి ప్రగతి కార్యక్రమం జగిత్యాల పట్టణానికి పొన్నాల గార్డెన్స్‌లో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ యాస్మిన్ బాష,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ సాగునీరు,వ్యవసాయం,విద్యుత్ రంగాలపై గడిచిన 9 సంవత్సరాలలో అత్యధికంగా ఖర్చు చేసారని తెలిపారు.ఒకవైపూ రాష్ట్రానికి గుండెకాయలా ప్రపంచలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు.మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్దరణ వాగుల పునరుజ్జీవంతో సత్ఫలితాలు భారీగా పెరిగిన భూగర్భ జలాలు పాడిపంటలతో కళకళలాడు తున్నాయన్నారు .ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చెరువులు కాలువలు జలకళను సంతరించుకున్నాయని ముఖ్యమంత్రి కృషి కారణమని అన్నారు.రాష్ట్రంలో అధికారులు కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రణాళికలు రూపొందించి అమలుపరుస్తూ విజయవంతం అయ్యే విధంగా కృషి చేసిన ప్రతి అధికారికి పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెరువులు,కాలువలు కబ్జాకు గురయ్యారన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 47 కోట్లతో 172 చెరువులు బాగు చేసుకున్నామని అన్నారు.నిండు వేసవిలో సైతం చెక్ డ్యాంలు మత్తిడి పారుతున్నాయని అన్నారు.ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం చాలా గొప్పదని అన్నారు.చెరువులు కాలువల్లో జలకళతో రాష్ట్రంలో నీలి విప్లవం సాధించుకున్నామని,పశుపక్షాదులు సైతం నీటి వసతి లభించిందని అన్నారు.గతంలో రాళ్లతో ఉన్న వరద కాలువ నేడు జీవనదిని తలపిస్తుందని అన్నారు.నీరు పారుతోందని మట్టి మురుస్తుందని రైతు కృషి ఫలిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని అన్నారు.ప్రతిపక్ష నాయకులు రాజకీయాలకు అతీతంగా ఉండి రాష్ట్రంలో చెరువులు కాలువలు చెక్‌డ్యాంలు,భూగర్భ జలాల పెరుగుదలపై ఆలోచన చేయాలని అన్నారు.ప్రతిపక్ష నాయకులు రాజకీయాలకు అతీతంగా ఉండి రాష్ట్రంలో చెరువులు కాలువలు చెక్‌డ్యాంలు,భూగర్భ జలాల పెరుగుదలపై ఆలోచన చేయాలని అన్నారు.కొందరు ప్రతిపక్ష నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు దండగ అనిఇ ఒక్క ఎకరం కూడా పారలేదని అనడం బాధాకరమని అన్నారు.లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో 1000 ఫీట్లతో బోరు వేస్తే నేడు 100 ఫీట్లలో నీళ్లు వస్తున్నాయన్నారు.భూగర్భ జలాలు పెరిగాయి.ప్రతినీటి చుక్కను ముఖ్యమంత్రి ఒడిసి పడుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో వరిదాన్యం రాశులుగా కనబడుతుందని,వరి దిగుబడిలో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నామని అన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని,ముఖ్యమంత్రి చేసిన పనులను ప్రతి ఒక్కరికి చెప్తూ విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఆర్డీవో మాధురి,కెడిసిసి జిల్లా మెంబర్ రామ్‌చందర్‌రావు,జెడ్పీటిసి మనోహర్‌రెడ్డి,ఎంపిపి రాజేంద్రప్రసాద్,ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,ఎస్ఈ జి.అశోక్,డిసిఈ రమేష్,ఈఈ ఎమ్‌చ్ ఖాన్,డిఈలు,ఏ ఈలు,రైతులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్దంగా ఉంచాలి

మొదటి పేజి తురువాయి..



అనంతరం మినీ స్టేడియం పనులను పరిశీలించి నిర్మాణ పనులోల వేగం పెంచాలని ఆదేశించారు. నిర్మాణ తుది దశలో ఉన్న బయోగ్యాస్ నిర్మాణ ప్లాంట్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక కోటి 98 లక్షల రూపాయలతో చేపడుతున్న మూలవాగు బండ్ సుందరీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, బ్రిడ్జి నుండి వైకుంఠధామం వైపు 330 మీటర్లు మేర నిర్మిస్తున్న బండ్ సుందరీకరణ పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. అనంతరం 94 లక్షల రూపాయలతో కోరుట్ల బస్టాండ్ నుండి మల్లారం జంక్షన్ వరకు ఒక కోటి 43 లక్షలతో కోరుట్ల బస్టాండ్ నుండి భీమేశ్వర గార్డెన్ వరకు చేపడుతున్న ఫుట్‌పాత్ పనులను పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో ఎందుకు జాప్యం అవుతుందని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మన బస్తీ- మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేడపుతున్న పనులను పరిశీలించారు. ప్లే గ్రౌండ్స్, ప్లే ఐటమ్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు, విద్యార్థుల కోసం అన్ని మౌళిక వసతులు, సదుపాయాలు కల్పించి పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన వెజ్ మార్కెట్ భవనాన్ని ప్రారంభానికి సిద్దంగా ఉంచాలన్నారు. అనంతరం ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో చేపట్టనున్న శివార్చన స్టేజీ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సెప్టెంబర్‌లోగా స్టేజీ నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళికాబద్దంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం నుండి జగిత్యాల బస్టాండ్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను, వేములవాడ గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్‌ను పరిశీలించి, సుందరీకరణ, అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో కలెక్టర్ వెంట టిఎస్ఈ డబ్ల్యుఐడిసి ఈఈ విరూపాక్ష, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, మున్సిపల్ కమిషనర్, అన్వేష్, డిఈ తిరుపతి, ఏఈ నరసింహ, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఠాణా దివస్

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధశారం నిర్వహించిన ఠాణా దివస్‌లో ప్రజల వద్ద నుండి 76 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా, దివ్యాంగులు, వృద్ధులు, దూర ప్రాంతాల నుండి తన కార్యాలయానికి రాలేని వారికి చేరువగా వెళ్ళడానికి ఠాణాదివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ ప్రోగ్రాములు నిర్వహిస్తూ ప్రజలతో మమేకం అవుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకై కృషిచేస్తున్నామన్నారు. కుటుంబ సంబంధిత సమస్యలు షీ టీమ్, సఖి సెంటర్ వారి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. భూ సమస్యలో క్రిమినల్ సమస్యలు ఉంటే వాటిలో సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు మేము పరిష్కరిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై మాకు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసుశాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఠాణా దివస్ కార్యక్రమంలో 15 ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. కొన్ని ఫిర్యాదులలో ఇరువర్గాల వారిని పిలిపించి వారి సమస్యలను పరిష్కరించామని, సివిల్ సమస్యలను కోర్టుకు వెళ్లాలని సూచించామని, కోర్టుని ఏ విధంగా సంప్రదించాలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వారితో మాట్లాడడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ స్వయంగా తమ వద్దకు వచ్చి ఓపికతో తమ ఫిర్యాదులు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని ఆర్జీదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, ఎస్ఐ రఫీక్‌ఖాన్, వెంకట్రాజం పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌కు చేరిన వివోఏల పంచాయతీ

**చందుర్తి, ప్రభాతవార్త :**



తన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వివోఏలు గత నెల రోజుల నుండి సమ్మె చేస్తుండగా సమ్మె నుండి మండల వివోల అధ్యక్షురాలు స్వరూప, ఎన్గల్ వివోఏ శేషాద్రి బయటకు వచ్చి విధుల్లో చేరారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో విధుల్లో చేరుతున్నట్లు ఏపీఎం రజితకు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో కోపోద్రిక్తులైన మిగతా వివోఏలు ఇద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిలదీయగా బుధవారం మండల అధ్యక్షులు స్వరూప, శేషాద్రిలు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాలను పిలిపించి గురువారం విచారణ చేపడతామని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఏదేమైనా వివోఏల పంచాయతీ పోలీస్ స్టేషన్‌కు చేరింది. ఇదిలా ఉండగా మండల వివోల అధ్యక్షురాలు స్వరూప మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాటకు కట్టుబడి ఉంటామన్నారు. మంత్రి దయాకర్‌రావు మాట మేరకు సమ్మెను విరమించి విధుల్లో చేరడం జరిగిందని, దీనిని మా తోటి వివోలు డబ్బులు తీసుకుని సమ్మెకు తూట్లు పొడిచారని మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. తమపై అసత్య ఆరోపణలు చేసినందుకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## ఎంపిటిసి నిధులతో బోర్ మంజూరు...

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని చిన్న లింగాపూర్ గ్రామంలో ఎంపీటీసీ బైరినేని రాము నిధులతో తంగళగడ్డలోని స్మశాన వాటికకు బోర్, మోటార్ మంజూరు కాగా బోర్ వేయుటకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఎంపీటీసీ నిధులు దాదాపు రూ.1.90 లక్షలతో బోరు మోటారు మంజూరు చేసి వేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపిటిసి రాము తంగళగడ్డ నివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ శ్యాగ యాదగిరి, శ్యాగ రవి, కొమురయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి లక్ష్య సర్టిఫికెట్

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి మరో అరుదైన గుర్తింపు లభించింది. నేషనల్ హెల్త్ మిషన్ వారు ప్రకటించిన ఫలితాల్లో లేబర్ రూమ్ విభాగంలో 86 శాతం మెటర్నటీ ఆపరేషన్ థియేటర్ విభాగంలో 86 శాతంతో లక్ష్య సర్టిఫికెట్ పొందింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లక్ష్య సర్టిఫికేషన్‌లో ప్రసూతి విభాగంలో రెండు అంశాలపై లేబర్ రూమ్, మెటర్నటీ ఆపరేషన్ థియేటర్లో గర్భిణీలకు అందిస్తున్న సేవలు, సర్వీస్ ప్రొవిజన్, పేషెంట్స్ రైట్స్, ఇన్పుట్స్, సపోర్ట్ సర్వీస్, క్లినికల్ సర్వీసెస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్, అవుట్ కమ్స్ ఇలా 8 అంశాలపై నేషనల్ టీం పరిశీలించి మార్కులు వేశారు. ప్రతి విభాగంలో 100 మార్కులకు గాను 86 శాతంతో లక్ష్య సర్టిఫికెట్ పొందింది. ఈ సర్టిఫికేషన్ పొందడం వల్ల సంవత్సరానికి 3 లక్షల బహుమతిని అందజేస్తారు. ఇలా మూడు సంవత్సరాలు ఇస్తారు. ఈ నగదు బహుమతిని దవాఖాన అభివృద్ధి కొరకు వాడుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ మహేష్‌రావు మాట్లాడుతూ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్యే రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రోత్సాహం వల్లనే ఈ సర్టిఫికెషన్ సాధించగలిగామన్నారు. వైద్యులు, సిబ్బంది అందించిన సహకారం ఎనలేనిదన్నారు.

# సాగునీటి రంగంలో చారిత్రక పురోగతి సాధించాం





**- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు**

**- ఘనంగా సాగునీటి దినోత్సవ వేడుకలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాగునీటి రంగంలో చారిత్రక పురోగతి సాధించామని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన సాగునీటి వేడుకలలో ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. సాగునీటి రంగంలో రాష్ట్రం సాధించి పురోగతి వివరాలను వివరిస్తూ రూపొందించిన పుస్తకాలను వారు ఆవిష్కరించారు. ప్రభుత్వం సాగునీటి రంగంలో చేపట్టిన మిషన్ కాకతీయ, భారీ ప్రాజెక్టుల నిర్మాణం, చెక్ డ్యాంల నిర్మాణాలను తెలియజేస్తూ రూపొందించిన వీడియోలను వేదికలలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ 1969 ఉద్యమ సమయంలో ఉద్యోగాలు, నిధులు నినాదం ఉండేదని, ఆ తరువాత మన ప్రాంతాలలో గొలుసు సమయంలో కట్టు చెరువులు, నీటి వనరులను ధ్వంసం చేస్తూ గ్రామీణ జీవితాలను అతలాకుతలం చేశారని అన్నారు. ఉమ్మడి పాలనలో గంగాళంలా ఉన్న మన చెరువులను తాంబాలంలా మార్చారని ఆవేదన చెందామని ఆయన గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో ప్రజలను మభ్య పెట్టే దిశగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు ఆన్ రికార్డు ఈ ప్రాంతానికి పనికి రాదని, నీళ్లు రావని చెప్పడం జరిగిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రాంత అవసరాలు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని దార్శనికతతో మహారాష్ట్ర ప్రభుత్వంలో చర్చించి చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ముందస్తు చిన్న నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారించి ఉమ్మడి రాష్ట్రంలో ధ్వంసమైన చెరువుల పునరుద్ధరణ దిశగా కాకతీయ రాజుల స్ఫూర్తితో మిషన్ కాకతీయ పథకాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సైతం 218 కోట్లను ఖర్చు చేసి, 650 చెరువులను పునరుద్ధరించారని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్ట చర్యల కారణంగా పెద్దపల్లి జిల్లాలో సాగు విస్తీర్ణం ఒక లక్ష 80వేల ఎకరాల నుంచి 2లక్షల 86వేల ఎకరాలకు చేరిందని, దాదాపు 30శాతం సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ జీవితంలో నీరు జీవాధారం, ప్రాణాధారమని, ప్రత్యేక రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రధానంగా సాగునీటి రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రేణుక, జడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# రెండు నెలలు గడుస్తున్నా కల్లాల నుండి వరి ధాన్యాన్ని తరలించకపోవడం సిగ్గుచేటు...

### - దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మళ్లీ మోసం చేస్తుంది





**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని ఒబులాపూర్ గ్రామంలో రైతులతో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీటి ఉమేష్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉమేష్‌రావు మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లోని ధాన్యాన్ని పరిశీలించి, ధాన్యాన్ని వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. వర్షాలు తీవ్ర స్థాయిలో పడే నేపథ్యంలో చిన్న సెంటర్లో కూడా ఐదు, ఆరు వేల బస్తాల ధాన్యం నిల్వ ఉండడం సిగ్గుచేటు అని అన్నారు. తాలు, తరుగుతు పేరుతో రైతులను నట్టేట ముంచుతున్న వారికి రైతుల ఉసురు తగులుతుందని శాపించారు. రైతులు సంబరాలు, దశాబ్ది ఉత్సవాలు ఎందుకు చేస్తున్నారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు తప్ప ఏ ఒక్కరూ బాగుపడలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇక్కడ ఉన్న మంత్రిని ప్రజలు రెండు, మూడు సార్లు ఓట్లేసి గెలిపిస్తే రైతుల, నిరుద్యోగుల, కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను అన్ని రంగాల్లో వెనక్కు నెట్టారని ఫైర్ అయ్యారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో సిరిసిల్ల నియోజకవర్గంలో లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్న హామీ ఎటు పోయిందని ఎద్దేవా చేశారు. అప్పర్ మానేరు మూడున్న కోట్లు వెచ్చించి కనీసం పూడిక కూడా తీయకుండా నీటి సామర్థ్యాన్ని తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అసమర్థ పాలన కొనసాగుతుందని, ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఇకనైనా జిల్లా యంత్రాంగం స్పందించి కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులకు అండ వుండి, పోరాటం చేయవలసి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, మండల కాంగ్రెస్ నాయకులు కొత్త రవిగౌడ్, ఎడమల భూపాల్‌రెడ్డి, కటకము రాజశేఖర్, పాలకుర్తి అజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒరుగంటి తిరుపతి, బత్తుల మల్లేశం, గోగు రాములు, బుర్ర రాములు, కిషన్, అలువాల రాజేశం, గ్రామ కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన సమావేశం

**పాలకుర్తి, ప్రభాతవార్త:**

మండలంలోని జిడినగర్‌లో క్యాన్సర్ నివారణపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన శిబిరాన్ని గ్రామంలో బుధవారం నిర్వహించారు. క్యాన్సర్ నుంచి ఎలా బయట పడాలనే దానిపై వైద్యులతోపాటు వచ్చిన కళాకారులు పాటల రూపేనా గ్రామస్తులకు అవగాహన అయ్యే రీతిలో ప్రదర్శించారు. అనంతరం 160 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సభ్యులు, హార్వర్డ్ మినిస్ట్రీ బృందం, గ్రామ సర్పంచ్ సూర సమ్మయ్య తదితరులున్నారు.




# ప్రజా గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన సిపిఐ నాయకులు

**- ప్రజా గర్జనకు ప్రజలు వేలాదిగా తరలి రావాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**



*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో సిపిఐ నాయకులు బుధవారం ప్రజా గర్జన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సిపిఐ రాష్ట్ర కమిటీ లక్ష మందితో ప్రజా గర్జన సభను తలపెట్టిందన్నారు. ఈ ప్రజా గర్జనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు అధ్యక్షతన జరుగుతున్న ఈ సభకు సిపిఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాజా, అఖిల భారత కార్యదర్శులు కె.నారాయణ, అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. కొత్తగూడెంలో జరుగుతున్న ముగింపు సభకు ప్రజలు నలుమూలల నుండి వేలాదిగా తరలి రావాలని కోరారు. తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. పరిశ్రమలను, ఫ్యాక్టరీలను ప్రైవేటుపరం చేస్తూ బిజెపి దేశాన్ని నాశనం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికొక ఉద్యోగం, నీళ్లు, నిధులు, నియామకాలు పేరున అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ధరణి వ్యవస్థను తీసుకువచ్చి లక్షలాది భూములను ప్రభుత్వం తమ గుప్పిట్లో పెట్టుకుందని, 8 లక్షల మంది రైతులు ధరణి మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతుబంధు భూస్వామ్య బంధుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి మంచి కట్ల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోమ నాగరాజు, రాజేందర్, మల్లయ్య, బాలరాజు, శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల బహిష్కరణకు గంగపుత్రుల పిలుపు

**మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవిపై రగడ**

**మొదటి సారిగా ముదిరాజ్ కులస్తులకు కట్టబెట్టారని అగ్రహం**

**గంగపుత్ర జాతికి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందని అవేదన**

**ఈ నెల 8 న చీకటి రోజుగా ప్రకటించిన గంగ పుత్రులు**



*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:*

రాష్ట్ర మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవి మొదటి సారిగా ముదిరాజ్ కులస్తులకు ప్రభుత్వం కట్టబెట్టారని గంగపుత్ర జాతికి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసిందని గంగపుత్రులు గురువారం నిర్వహించే దశాబ్ది ఉత్సవాల బహిష్కరణకు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘం 1964 లో ఏర్పాడ్డ నాటినుండి ఇప్పటి వరకు చైర్మన్ పదవి గంగ పుత్రుల మాత్రమే కొనాసాగుతున్నారు. కాగా మొట్ట మొదటి సారి ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవి ముదిరాజ్ కులస్తులకు కట్టబెట్టడంతో గంగ పుత్రులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ని గంగ పుత్రులతో పాటు గల్ఫ్ దేశాలలో ఉన్న గంగపుత్రులు వ్యతి రేకిస్తున్నారు. ఈ నెల 8 న చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేరువులు, కుంటల వద్ద సంబురాలు, బోజనాలు చేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా ఇట్టి కార్యక్రమాన్ని గంగపుత్రులు బహిష్కరిచాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా ప్రభుత్వం గంగపుత్రులకు తీవ్ర ద్రోహం చేసిం దని ఈ నెల 8న చీకటి రోజుగా ప్రకటిస్తున్నామని జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ మత్స్యసహకార సంఘం అధ్యక్షులు బాద దేవ రాజు పిలుపునిచ్చారు. అంతే కాకుండా లక్ష్మీ పూర్ గంగమ్మ దేవాలయం ఏదుట నిరసన తెలిపారు. దీంతో గురువారం నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న గంగపుత్ర నాయకులు, సంఘం అధ్యక్షులు సందిగ్ధంలో ఉన్నారు. కాగా పార్టీ కన్న కుల సంఘం ఎక్కువని, కుల వృత్తులు, కుల సంఘంకు మా మద్దతు ఉంటుందని లేకపోతే గంగపుత్ర కుల కుల వృత్తికి భవిష్యత్ తరాల గంగపుత్రులకు అన్యాయం జరుగుతుందని కొందరు బిఆర్ఎస్ నాయకులు వాపోతున్నారు. ప్రభుత్వం వేంటనే రాష్ట్ర మత్స్యసహకార సంఘం చైర్మన్ పదవిలో వెంటనే గంగపుత్రుల నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని గంగపుత్రులు పేర్కొంటున్నారు.

# పైప్‌లైన్ పనులు ప్రారంభం

*పాలకుర్తి, ప్రభాతవార్త.*




మండలంలోని బామ్లా నాయక్ తండా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు బుధవారం ప్రారంభం అయ్యాయి. గత మూడు రోజుల క్రితం సర్పంచ్ రాజు నాయక్ మంచినీటి సమస్య పరిష్కరించాలంటూ ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు అసంపూర్తిగా గత కొన్ని సంవత్సరాల నుంచి ఉన్నాయని, దీంతో గ్రామస్తులు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ పాలక వర్గంతో కలిసి వాటర్ ట్యాంక్ ఎక్కారు. దీనికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు రెండు రోజుల్లో వచ్చి మంచి నీటి పైప్‌లైన్ కనెక్షన్ ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు బుధవారం పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మంచినీటి సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులకు ఎట్టకేలకు పైప్‌లైన్ పునరుద్ధరణ పనులు ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ రాజు నాయక్ చొరవతో గ్రామ మంచినీటి సమస్య పరిష్కారం కావడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# అవార్డు పొందిన కార్మికులను సన్మానించుకోవడం మంచి పరిణామం

*మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి ఇటీవల ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డులు అందజేశారు. సింగరేణి తరుపున శ్రమశక్తి అవార్డు గ్రహీత చల్లా రవీందర్ రెడ్డి, ఉత్తమ ఆఫీసర్‌గా కృష్ణమూర్తి, ఉత్తమ ఆపరేటర్‌గా కొత్త రమేష్‌లను రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఎంపిక చేసి అవార్డులు అందజేశారు. అవార్డులు పొందిన కార్మికులను సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 కార్మికులు సన్మానించారు. ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఓసిపి 3 మెనేజర్ భరత్ కుమార్ హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు పొందిన కార్మికులను సన్మానించుకోవడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో ఆకుల రాజయ్య, ఎలుకపల్లి సదయ్య, కూర తిరుపతి, రవీందర్, మహ్మద్ గని, కల్లూరు రాజయ్య, కమలాకర్, సోగాల రవీందర్, సదానందం, కుమార స్వామి, అధికారులు, షిఫ్ట్ ఇన్‌ఛార్జి లక్ష్మణ్ రావు, రమేష్, సంపత్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా జువ్వాడి నర్సింగరావు వివాహా వార్షికోత్సవ వేడుకలు

*కోరుట్ల, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు-రజిని వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చిటిమెల రంజితగుప్తాలు పట్టణంలోని నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంబేరి సత్యనారాయణ, వాసం అజయ్, శశి తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి దినోత్సవంకు వ్యతిరేకంగా నిరసన

*కథలాపూర్, ప్రభాతవార్త*



మండలంలోని కలిగోట గ్రామంలోని సూరమ్మ ప్రాజెక్ట్ తలపెట్టిన సాగునీటి దినోత్సవానికి వ్యతిరేకంగా మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 10సంవత్సరాలు గడవకముందే దశాబ్ద ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. సూరమ్మ ప్రాజెక్ట్ పేరు చెప్పి దండుకోవడం తప్ప చేసింది ఏమిలేదన్నారు. వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు రూ. 10వేలు నష్టపరిహారం స్తామని తెలిపి ఏ ఒక్క రైతుకు 3నెలలు గడుస్తున్నా ఇప్పటికి అందించలేపోయిందనా న్నారు. రైతు కండ్లల్లో నీరు వస్తుంటే బీఆర్ఎస్ నాయకుల కండ్లల్లో ఆనందోత్సవాల్లో ఎలా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెద గంగాధర్, కలిగోట ఉప సర్పంచ్ మార్కం రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడ్య రాజేష్, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, ముద్దరకోల అనీల్, జవ్వాజి రవి, తోకల దేవన్న, మునుగంటి గంగన్న, లావుడ్య గోవింద్‌నాయక్, అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీటీసీ భూమయ్య జన్మదిన వేడుకలు

*కథలాపూర్, ప్రభాతవార్త*



కథలాపూర్ మండల జడ్పీటీసీ సభ్యులు నాగం భూమయ్య జన్మదిన వేడుకలను జడ్పీ చైర్మెన్ దావ వసంత ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. భూ మయ్య బర్త్‌డే కేక్‌కట్ చేయగా జడ్పీచైర్మెన్ వసంత స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు భారీగా తరలివచ్చి గజమాలతో సత్కరించి టపాసులు, కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి

### జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అంగన్వాడీల ద్వారా తల్లి,బిడ్డలకు అందించే సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక సీమంతాలు, అన్నప్రసన్నలు,అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి,బిడ్డ పూర్తి ఆరోగ్యంగా ఉంటారన్నారు.గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషకాహారం తీసుకోవాలని,తద్వారా పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాధించిన వారవుతారని అన్నారు.ఆకుకూరలు,కూరగాయాలు,సీజనల్ ఫ్రూట్స్ తినాలని పోషణ స్థితి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. గర్భిణీ జీవితంలో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బొల్లె సత్కమ్మగంగారాం,ఉప సర్పంచ్ రామ్మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజారెడ్డి,అంగన్వాడీ టీచర్లు సంకోజి పద్మరాణి,జమున,శైలజ,ఆశా కార్య కర్తలు సత్యవాణి, హేమలత, రేవతి,వివోలు లత,కరుణ, గర్భిణీలు, పిల్లలు, తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రి కొప్పులను కలిసిన గొల్లపల్లి వైశ్య సంఘం నూతన కార్యవర్గం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు మండల పట్టణ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గొల్లపల్లి మండల,పట్టణ అధ్యక్షులు,సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలవడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మండల అధ్యక్షుడు కాసం రాజశేఖర్‌ను శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు,వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి ఎర్ర మల్లేషం,ఉపాధ్యాక్షులు దొంతుల రాజేశం,పల్లెర్ల గంగాధర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాడ వెంకటరమణ,మాజీ అధ్యక్షులు చాడ సత్తయ్య,రంగ నరసింహాస్వామి,ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఎర్ర సంపత్,రంగ సత్యనారాయణ,మహాంకాళి చంద్రశేఖర్,గుంత సంతోష్,పాత గంగారాం,వెళిశాల బుచ్చన్న తదితరులు ఉన్నారు.

## గణపతి ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :

సంకటహార చతుర్థి పర్వదిన సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో వేద పండితులు అర్చకులు బుధవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు.ఉదయం వేళలో ఉపనిషత్తులతో అభిషేకం హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించగా,భక్తులు అధిక సంఖ్యలో గణపతి ఆలయంతో పాటు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని పూజ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,సభ్యులు,అర్చకులుపాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల పేర్లు రేషన్‌కార్డుల నుండి తొలగించవద్దు

### విద్యాసంస్థల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికుల పేర్లు రేషన్ కార్డుల నుండి తొలగించవద్దని గల్ఫ్ జెఎసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గల్ఫ్ వలసలపై అవగాహన,,చైతన్య కార్యక్రమంలో భాగంగా బుధవారం గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గల్ఫ్ కార్మిక కుటుం బాలతో గల్ఫ్ జెఎసి బృందం సమావేశమైంది.గల్ఫ్‌కు వెళ్లిన సన్నకారు,చిన్నకారు రైతులకు రైతుబంధు, రైతు భీమా పథకం వర్తించేలా తగిన చర్యలు తీసుకోవాలి. గల్ఫ్ కార్మికులకు జీవిత భీమా, ప్రమాద భీమా,ఆరోగ్యభీమా,పెన్షన్‌లతో కూడిన సమగ్రమైన సాంఘీక భద్రత పథకం ప్రవేశ పెట్టాలి. అన్ని విద్యాసంస్థలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ఆరోగ్యశ్రీ గృహ నిర్మాణం వంటి పథకాలను వర్తింపజేయాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి కోరారు.కార్యక్రమంలో దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ మిల్కూరి అనసూయ చంద్రయ్య, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ నాయ కులు తాడూరి శ్రీనివాస్, మ్యాడవరం నాగభూషణం తది తరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగను బహిష్కరించాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 8న నిర్వహించే మృగశిరకార్తె సందర్భంగా చెరువులు,కుంటల వద్ద సంబరాలు చేయాలని పిలుపునిచ్చిందని,దీనిని గంగపుత్రులు బహిష్కరించాలని జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడు బాధ దేవరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య సహకార సంఘం ఏర్పడి 1964 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్,అధ్యక్షులుగా గంగపుత్రులే కొనసాగుతున్నారని,ప్రభుత్వం మొట్టమొదటి సారిగా ముదిరాజ్ కులస్తులను చైర్మన్ పదవిని కట్టబెట్టాలని అన్నారు.గంగపుత్ర జాతికి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసినందుకు ఈనెల 8 చీకటి రోజుగా ప్రకటిస్తున్నామని,దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించాలంటూ గంగమ్మ ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు గజ్జి రాజేష్,ప్రధాన కార్యదర్శి మైలారం వినయ్,గజ్జి మల్లేష్‌తో పాటు కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన ఆర్టీసి విలేజ్ ఆఫీసర్స్ సేవలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గ్రామగ్రామాన ఆర్టీసి సేవలు మరింత విస్తృత స్థాయిలో అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసి ఎండి సజ్జనార్ వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రామ గ్రామాన ఆర్టీసి విలేజ్ ఆఫీసర్స్ ద్వారా ఆర్టీసి సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల ఆర్టీసి డిపో పరిధిలోని గ్రామాల్లో విలేజ్ ఆఫీసర్స్ సేవలను శుక్రవారం ఉదయం ఆర్టీసి డిపోలో ఈ కార్యక్రమంను ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు.డిపో పరిధిలోని గ్రామాల్లో నాలుగైదు గ్రామాలకు కలిపి ఒక గ్రూప్‌గా చేసి,27 మంది విలేజ్ ఆఫీసర్లుగా ఆర్టీసి ఉద్యోగులకు బాధ్యతలు అప్పజెప్పనున్నట్లు వివరించారు.ఆర్టీసి ద్వారా కల్పిస్తున్న రవాణా సౌకర్యాలను మరింతగా మెరుగు పరచడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.

## ఫిష్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న మత్స్యశాఖ జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ఫిష్ ఫెస్టివల్ చేపల ఆహార పండుగ పోస్టర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి దామోదర్,జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి,ఎచ్‌సిప జిల్లా మెంబర్ దావ సురేష్,నాయకులు వంశీ బాబు,సంగెం రమేష్,దామోదర్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జండామైల్లా అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ సూపర్వైజర్ రాణి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి,బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.బిడ్డకు ఆరు నెలలు వచ్చే వరకు తల్లి పాలు తప్పా ఎలాంటి ఆహారం ఇవ్వకూడదని తెలిపారు.ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారాన్ని ప్రారంభించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సౌజన్య,తల్లులు పాల్గొన్నారు.

## సాయితేజ కుటుంబాన్ని పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శెకల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ భీంసింగ్ మనుమడు సాయితేజ సింగ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బుధవారం రోజున బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వేముల సుభాష్,సాయి తేజ సింగ్ కుటుంబాన్ని పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నర్సాగౌడ్,నంది తిరుపతి, రాజేష్, వెంకటేష్, గంగాధర్, నరేష్, పరిపెల్లి సాగర్, పవన్,కొడిమ్యాల రాజన్న, నక్క శంకర్, అంజిత్‌కుమార్, పొనకంటి కైలాసం, జాబు లచ్చన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెట్పల్లి వార్త

## బిజెపి ప్రభుత్వం రైతు ప్రభుత్వం

### -బిజెపి మండలాధ్యక్షుడు రాజ్‌పాల్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా రైతులు పండించే ప్రధాన పంటలకు ప్రతి ఏట మద్దతు ధర పెంచుతూ రైతుకు వెన్నుదున్నుగా నిలస్తుందని బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరే ంద్ర మోడీ పాలనపగ్గాలు చేపట్టినప్పటినుండి మద్దతు ధర పెంపుతో పాటు ఎరువులను అందుబాటులో ఉంచడం, ప్రముఖంగా తెలంగాణాలో ఉన్నటువంటి మూతపడ్డ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని రూ.6120కోట్లతో పునరుద్ధరించి రైతులకు సకాలంలో ఎరువులు అందించి ధాన్యానికి గణనీయంగా మద్దతు ధర పెంచుతూ ముఖ్యంగా 2023-24కి గాను క్వింటాల ఏ గ్రేడ్ ధాన్యానికి 163 పెంచి రైతులకు వెన్నుదున్నుగా ఉంటే తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఆప్ కి బార్ కిసాన్ సర్కార్ అని ప్రగల్బాలు పలుకుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తప్ప తాలు తరుగు పేరు మీద ఒక క్వింటాల్ ధాన్యానికి 8 నుంచి 10 కిలోలు అధికారికంగా దోపిడి చేస్తూ రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చ మండలాధ్యక్షుడు మారు జనార్ధన్‌రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో జయశంకర్‌కి ఘన నివాళి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రొ.జయశంకర్ సర్ విగ్రహానికి బుధవారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన కృషిని, పోరాటాలను గుర్తుకు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఆలుపెరుగని పోరాటాలు చేసిన ఎందరో త్యాగమూర్తులు, అమరవీరులు, ఉద్యమకారులను స్మరించుకుంటూ దశబ్ది వేడుకలను నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మానాల కిష్టయ్య, శ్రీపాద వెంకటాద్రి, మదనపల్లి శివకుమార్, పుసాల రాజయ , దొంతి సుధాకర్, కొండల్, ఎగ్యారపు వెంకటేశ్వర్లు, ఎగ్యారపు శ్రీనివాస్, బెజ్జారపు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన జ్ఞానోదయ కళాశాల విద్యార్థిని

### -చెక్కును అందజేసిన కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

జిందాల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ఎంపిపిఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని వైదను కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ స్కాలర్‌షిప్ చెక్కును బుధవారం అందజేసి అభినందించారు. ఈ మేరకు కరస్పాండెంట్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్‌తో కాకుండా ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లు కూడా పొందేలా ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కమలాకర్, మహేంధర్, ప్రిన్సిపాల్ కెవి సంతోస్, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరిట విచ్చలవిడిగా ప్రజాధనం దుర్వినియోగం

### -అభివృద్ధిని మరిచి పార్టీ ప్రచార అర్భాటాలలో ముందుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### -రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కరంచంద్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచడం మరిచి పార్టీ ప్రచార ఆర్భాటాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుంటుందని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయ వాది కొమొరెడ్డి కరంచంద్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేక రులతో మాట్లాడుతూ చెరువుల పండుగ పేరిట జరుగు తున్న ఆర్భాట మంతా రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం కోసమేనని, ఇది చెరువుల పండుగ కాదని ఎన్నికల పండుగ అని దుయ్య బట్టారు. ప్రభుత్వం ఆధికార దుర్వి యోగానికి పాల్పడుతూ ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా తన ప్రచార ఆర్భాటానికి వేడుకల పేరిట వినియోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్దమని తెలిపారు. ఒక దిక్కు ధాన్యం కొనుగోలు కే ంద్రాలలో తప్ప తాలు పేరిట రైతులు నిలువు దోపిడికి గురై కన్నీరు కారుస్తుంటే, మరోవైపు పంచాయితీల్లో అభివృద్ధి కోసం అప్పులు చేసిన



సర్పంచ్‌ల బిల్లులు రాక నేడు మెడకు ఉరి బిగించుకుని ఆత్మ హాత్యలకు పాల్పడు తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల పేరిట జరుగుతున్న వేడుకలను ప్రజలు, యావత్ రైతాంగం సిద్దంగా లేరని, ప్రభుత్వం మాత్రం అత్యుత్సాహం ప్రద ర్శించి, పంచాయితీ ఆధికారులపై బల ప్రయోగంతో నిర్బంధ వేడుకలను నిర్వహిస్తుందని మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేడుకల పేరిట ఖర్చు చేస్తున్న ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా అప్పుల పాలైన సర్పంచ్‌లకు నిధులు చెల్లించి ఆదుకోవాలని హితవు పలికారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, మద ్యం సేవించి వాహనాలు నడిపిన చట్టరీత్యా చర్యలు తీసుకో బడునని ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమా సాగర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఎస్సై మాట్లా డుతూ జ్యూడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మెట్‌పల్లి న్యాయమూర్తి అరుణ్ కుమార్ డ్రంక్ అండ్‌డ్రైవ్‌లో ఇటీవల పట్టుబడిన ఇబ్రహీంపట్నంకు చెందిన తోపారపు భూమేష్, కొమటి కొండాపూర్‌కు చెందిన రాంగిరి సంతోష్, వర్షకొండకు చెందిన ఆవుల రంజిత్‌లకు 3రోజుల జైల్ శిక్ష, ఇబ్రహీంపటనంకు చెందిన పత్తిరెడ్డి రాజరెడ్డికి 5రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. వీరే కాకుండా మద్యం సేవించి పట్టుబడిన మిగతా 82 మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున రూ.82వేల జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి పట్టుబడిన 12మందికి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొపున రూ.12వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి బండి నడిపడం వల్ల తాగిన వారికే కాకుండా రోడ్డుపైన నడిచే ఇతర ప్రజలకు, వాహనదారులకు ప్రమాదం కలిగే ఆవకాశం ఉందని తెలిపారు. భారత న్యాయస్థానం మద్యం సేవించి వాహనం నడిపిన వారిని గతంలో సూసైడ్ బాంబర్‌గా పేర్కొనట్లు తెలిపారు.

## విలేజ్ టూ విలేజ్ క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



రేగుంట ఆల్ యూత్ ఆసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న విలేజ్ టూ విలేజ్ క్రికెట్ పోటీలలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో బుధవారం విజేతగా ఇబ్రహీంపట్నం జట్టు నిలవగా రన్నర్ జట్టుగా మల్లాపూర్ జట్టు నిలిచింది. ఇట్టి బహుమతుల ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రవీంధర్, ఎస్సై నవీన్‌కుమార్‌లు హాజరై విజేతగా నిలిచిన ఇబ్రహీంపట్నం జట్టుకు ట్రోఫితో పాటు రూ20వేల నగదు బహుమతి, రన్నర్‌గా నిలిచిన మల్లాపూర్ జట్టుకు ట్రోఫితో పాటు రూ.10వేల నగదును అదజేశారు. అనంతరం క్రీడాకారులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానంతో పాటు క్రికెట్ మ్యాచ్‌ను ఘనంగా నిర్వహించిన రేగుంట ఆల్ యూత్ ఆసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులను తహసీల్దార్, ఎస్సైలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, క్లబ్ అధ్యక్షుడు గణవేని మల్లేస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి వేములవాడ దేవరాజం, మోతె రవి, ఎండి ఆశ్రఫ్, కమిటి సభ్యులు, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగను వ్యతిరేకించిన వాల్గొండ గంగపుత్ర సంఘం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ ఆదేశాల మేరకు మండలంలోని వాల్గొండ గ్రామంలోని గంగపుత్ర సంఘం సభ్యులు రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిఎం కెసిఆర్ తలపెట్టిన చెరువుల పండుగను వ్యతిరేకిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు వారు మట్లాడుతూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా చెరువులపై, కుంటలపై పూర్తిగా గంగపుత్రులదే హక్కు అని చెప్పి ఇప్పుడు ఇతర కులాస్థుల్ని తెలంగాణ మత్స్య శాఖ అధ్యక్షుడిగా నియమించి గంగపు త్రుల పొట్ట గొట్టడం సరైన నిర్ణయం కాదని తక్షణమే గంగపుత్రులకే రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇవ్వాలని కోరుతూ కుల రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. గంగపుత్ర కులంపై ఓటు రాజకీయం చేస్తే రాబోయే ఎన్నికల్లో ఆదే ఓటుతో సరైన సమాధానం చెబుతామని యావత్ తెలంగాణ గంగపుత్రులపై బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ చిన్నచూపు చూస్తున్నారాని తెలిపారు. మత్స్య సంఘంలో చెరువుల పండుగను వ్యతిరేకిస్తూ తీర్మానించామని మా హక్కులను హరిస్తే గంగపుత్రులు చూస్తూ ఊరుకోరని తెలిపారు.

## చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ఆర్డీఒకి వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సాంప్రదాయ మత ్స్యకారుల సంక్షేమం కోసం కోరుట్ల నియోజకవర్గంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు కోసం అనువైన 20ఎకరాల స్థలంను ప్రభుత్వం కేటాయించాలి కోరుతూ గంగపుత్రులతో కలిసి మెట్‌పల్లి మండల గంగపుత్ర సంఘాల అధ్యక్షుడు కంతి హరికుమార్ బుధవారం మెట్‌పల్లి ఆర్డీఒ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సం. వర్షాకాలం సీజన్‌లో అనవాయితీగా జరిగే చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని సుదూరంలో ఉన్న ఆంధ్ర ప్రాంతం నుంచి చేప పిల్లలు కొనుగోలు చేసి రవాణా మార్గంలో తలెత్తే ఆక్సిజన్ ఇబ్బందుల వల్ల జిల్లాలోని ఆయా చెరువుల్లో వదలగానే అనేకంగా మృతి చెందుతున్నాయని తెలిపారు. దీని వల్ల ఏటా జరిగే చేప పిల్లల పంపిణీలో తలెత్తే సమస్యల వల్ల జిల్లా వ్యాప్తంగా గంగపుత్రులు ఉపాధి కొల్పోవడమే గాక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారాని ప్రభుత్వం స్పందించి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు కోసం స్థలంను కేటాయించాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండలంలోని ఆయా గ్రామాలకుచెందిన గంగపుత్ర సంఘాల అధ్యక్షులు పల్లికొండ భూమేశ్వర్, రమేష్, నర్సయ, పర్రె శంకర్, మైలారం గణపతి, ఆశోక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వ్యవసాయం పండుగాల మారంది

## జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణలో వ్యవసాయం పండుగాల మారందని అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. బుధవారం పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ సాగు నీటి దినోత్సవం దశాబ్ధి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయం దండుగ అన్న స్థితి నుండి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయం పండుగలా మారందని అన్నారు. తెలంగాణ అగ్రగామికంగా నిలిచిందన్నారు. తెలంగాణ లో రైతుల ఆత్మహత్యలు లేవు అని అన్నారు. మహిళలకు తాగు నీటి సమస్య లేదని అన్నారు. వలుసలు పోయిన వారు గ్రామల్లోకి వచ్చి వ్యవసాయం చేసుకొవడం జరిగిందన్నారు. లక్ష ఎకురాలకు సాగు అందిస్తుమని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా వేసవిలో కాలువలలో నీరు పరవళ్లు తొక్కు తున్నాయని అన్నారు. చెరువలు,కుంటులు నిండు కుండల ఉన్నాయని అన్నారు. నీళ్ల నిధులు నియామకాలు అనే నినాదంతో రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.అనంతరం తెలంగాణ కోటి ఎకరాల మాగానం త్రాగు నీటి రంగంలో ప్రగతి ప్రవాహం పుస్తకాలను అవిష్కరంచారు. ఈ కార్యక్రమంలో ఎస్పి అఖిల్ మహాజన్ ,అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, టెక్స్‌టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ , గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ చిక్కల రామరావు, అకునూరి శంకరయ్య, పడగల మానస పాల్గొన్నారు.

# జమ్మికుంట వారసంతలో దొంగల బెడద..

**నెల రోజుల కాలంలో 15సెల్‌ఫోన్లు దొంగలింపు..**

**పోలీస్ స్టేషన్‌లో పలువురు ఫిర్యాదు..**

**సంతలో పనిచేయని సిసి కెమెరాలు..**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానం అంటూ ప్రజల విరాళాలతోని పెద్ద ఎత్తున జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 30వార్డులలో సిసి కెమెరాల ఏర్పాటు జరిగినప్పటికి ఆరంభ శూరత్వంగానే మిగిలిపోయింది. కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు జమ్మికుంట పట్టణంలో ప్రతి మంగళవారం పెద్ద ఎత్తున వారసంత జరుగుతుంది. సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు సంతలో రద్ది జిబ జిబగా ఉంటుంది. సెల్‌ఫోన్లు దొంగలించే వాళ్లకు ఇది అనువైన సమయం కావడంతో ఇప్పటికి అనేక మార్లు పదుల సంఖ్యలో ఖరీదైన సెల్‌ఫోన్లను దొంగలించే ఒకటి రెండు బృందాలు సంతలో సంచరిస్తుంటారు. గతంలో ఒకటి రెండు సార్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించిన సందర్భాలు ఉన్నాయి. గడిచిన 15రోజుల కాలంలో సుమారు 10లక్షల విలువ చేసే సెల్‌ఫోన్లు దొంగలు కొట్టి వే సారు.



గత మంగళవారం 8సెల్‌ఫోన్లు ఎత్తికెళ్లినట్లు మార్కెట్‌లో పనిచేసే ఉద్యోగి రాము, కెవికెలో పనిచేసే ఉద్యోగి అనిల్, పాత్రికేయునిగా పనిచేసే యండి రియాజొద్దిన్ లు తమ ఫోన్‌లు సంతలో దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. వారం రోజులైన పోలీసుల స్పందన కరువైంది. 6వ తేది మంగళవారం సంతలో మరో నాలుగు సెల్‌ఫోన్లను తమ చేతుల్లో నుండి ఆగంతకులు కొట్టివేసినట్లు, చిరువ్యాపారి ఫరీదొద్దిన్‌తో పాటు మరో ఇద్దరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు ప్రభాతవార్తకు తెలిపారు. జమ్మికుంటలో పోలీసుల పెట్రోలింగ్ లేకపోవడం, వారసంతలో పోలీసులు దృష్టి సారించకపోవడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే పిక్ పాకెటర్స్, చిన్నపాటి దోపిడి దొంగలకు జమ్మికుంట అడ్డగా మారిపోయింది. లక్షలాది రూపాయల చందాలతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల నిఘా నేత్రాలు వేసవి ఎండ తీవ్రతకు సాంకేతిక పరిజ్ఞాన లోపాలతో అంగడి జరిగే ప్రాంతాలలో ఒక్క కెమెరా కూడా పనిచేయకపోవడం పోలీసుల నిఘా వ్యవస్థ ఎంత మాత్రం పనిచేస్తుందో అద్దం పడుతుంది. పట్టణంలో ఇటీవల కాలంలో తాళాలు వేసిన ఇండ్లలో కూడా దొంగలు దోచుకెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి. పిక్ పాకెటింగ్ సంఘటనలు కోకోల్లలు ఏదిఏమైనప్పటికి జమ్మికుంట పట్టణంలో ముఖ్యంగా వారసంతలో రాత్రివేళ మారుమూల కాలానిలపై పోలీసులు పెట్రోలింగ్ పెంచాలని ప్రజల ఆస్తిపాస్తులను కాపాడాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

**విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన రిలియన్స్ మేనేజర్ రాజు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



విద్యార్థులు బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు సంపాదించాలని రిలయన్స్ ట్రెండ్స్ మేనేజర్ ఎన్.రాజు సూచించారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో రిలయన్స్ ట్రెండ్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి,ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంస ప్రతిభ మోడల్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో రిలియన్స్ ట్రెండ్స్ మేనేజర్ ఎన్.రాజు, ఎం.తిరుపతి, సదానందం, ఆల్ఫోర్స్ కాలేజి ప్రిన్సిపల్ రమేష్,ఆక్స్ఫర్డ్ అండ్ అభ్యాస స్కూల్ ప్రిన్సిపల్ రవిప్రసాద్, తల్లిదండ్రులు, రిలియన్స్ ట్రెండ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రసన్న కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దమ్మనపేట ఆత్మకూర్,చిల్వకోడూర్ అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మమత మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి,బిడ్డ పూర్తి ఆరోగ్యంగా ఉంటారన్నారు.గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషకాహారం తీసుకోవాలని,తద్వారా పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాధించిన వారవుతారని అన్నారు.ఆకుకూరలు,కూరగాయాలు,సీజనల్ ఫ్రూట్స్ తినాలని పోషణ స్థితి ఎప్పటికప్పుడు తెలసుకోవాలని అన్నారు. గర్భిణీ జీవితంలో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిత, వసంత, సుశీల, గర్భవతులు బాలింతలు, తల్లులు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.






## బతుకమ్మ చీరల పది శాతం యారన్ సబ్సిడి అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బతుకమ్మ చీరల పది శాతం యారన్ సబ్సిడి అందించాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం చేనేత జౌళిశాఖ కార్యాలయం ఎదుట 24గంటల దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కూరపాటి రమేష్ మాట్లాడుతూ పవర్‌లూం కార్మికులకు 2020 సంబంధించిన బతుకమ్మ చీరల సబ్సిడి అందించాలని, వర్కర్‌టు ఓనర్ పథకాన్ని వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. ఏడి సాగర్ ఇచ్చిన హామి మేరకు కార్మికులకు పది రోజుల్లో సబ్సిడి అందించటం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ చీరల కార్మికుల ఉపాధి కోసం ప్రభుత్వం ఉత్పత్తి చేస్తుంటే యజమానులు ఇతర రాష్ట్రల నుండి కార్మికులను తీసుకవచ్చి స్థానిక కార్మికులను పని నుండి తొల గించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్‌లూం వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, సిఐటియి జిల్ల అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, సిఐటియి జిల్లా కార్యదర్శి మోర అజయ్, రాజశేఖర్, లక్ష్మణ్, శంకర్, దేవదాస్, రమేష్, మునిందర్, చంద్రకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య దినోత్సవ పోటీలలో పాల్గొనే వారు పేర్లు నమోదు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సాహిత్య దినోత్సవ పోటీల్లో పాల్గొనే వారు జూన్ 9లోగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పద్య, వచన, కవితల పోటీలలో విజేతలకు నగదు బహుమతులుంటాయని, మొదటి బహుమతిగా 5వేలు, రెండవ బహుమతిగా 3వేల500, మూడవ బహుమతిగా 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు తెలుగు భాషలో అయితే జూనియర్ కళాశాల పెద్దపల్లిలో సునీల్ కుమార్ 9849263284, ఉర్దూబాషలో అయితే జిల్లా మైనారిటీస్ వెల్ఫేఆర్ ఆఫీసర్ 9440008814లో సంప్రదించాలని సూచించారు. గడువు తరువాత వచ్చే పేర్లు అంగీకరించబడవని తెలిపారు.

## పొలాల వద్ద వైర్లు దొంగిలించిన దొంగలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన రైతుల పొలాల వద్ద బోరు బావిల విద్యుత్ కనెక్షన్లు కట్ చేసి సర్వీస్ వైర్లను దొంగిలించారని రైతులు నాంపల్లి కనకయ్య, గోదా క్రిష్ణయ్య, అనమేని రాములు, దేవేందర్ రావు, వంగపల్లి చంద్రయ్య, హనుమంత రావు, విజయ్ కుమార్ రావు, శ్రీనివాస రావు, బొబ్బిలి హనుమన్లు, బైండ్ల సాయిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొంగతనాలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వనున్నామని, పోలీసులు చొరవ చూపి దొంగలను పట్టుకోవాలని కోరారు.

# తహసీల్దార్ హామీ హుళక్కేనా..!

### - ఎగ్లాస్‌పూర్ కేంద్రానికి పంపని లారీలు
### - కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం కుప్పలు
### - బస్తాకు రూ.4లు వసూలు చేస్తున్న లారీ యజమానులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి పంటను కొనుగోలు చేయాలని,రైతులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టగా రోజుకు ఒక్కటి లారీని పంపిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చి విస్మరించారు. దీంతో ఎప్పటిలాగే రైతుల కష్టాలు తప్పడం లేదు. తెల్లవారు జామున సిరిసిల్ల కలెక్టరేట్ వద్దకు వచ్చి లారీల కోసం రైతులు పడిగాపులు పడ్డా పట్టించుకునే వారే కరువయ్యారు. రెండు రోజులుగా లారీలకు కోసం ప్రయత్నయం చేసిన ఫలితం లేకుండా పోయింది. ధాన్యం తరలించడంలో తహసీల్దార్ రవికాంత్ ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పి, తమ ఆందోళన విరమించేలా చేసినప్పటికి, లారీలను పంపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి కూతవేట దూరంలో ఉన్న ఎగ్లాస్‌పూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు పంపించేందుకు లారీల కొరత తీవ్రంగా ఉంది. ఎన్నిసార్లు చెప్పిన అధికారులు,పాలకులు పట్టించుకోకపోవడంతో రైతులు ధర్నాకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న తహీసల్దార్ రవికాంత్ రైతులకు నచ్చజెప్పి, లారీల కొరత లేకుండా చూస్తానని మూడు రోజుల కిందట మాట ఇచ్చి తప్పాడు.కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం కుప్పలు పడి ఉన్నాయి. రైతుల అవసరాన్ని ఆసరా చేసుకున్న లారీ యజమానులు బుధవారం కేంద్రానికి లారీలను పంపి, బస్తాకు రూ.4లు తీసుకుంటారిన రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఆకాల వర్షాలతో నష్టపోయిన తమకు బస్తాకు అదనంగా పైసలు వసూలు చేయడం, మిల్లర్లు తరగు పేరిట దోపడి చేయడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యంను తరలించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఈ నెల 8, 9, 10వ తేదీల్లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ

### - జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 8, 9, 10వ తేదీలలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుంచి 10 వరకు పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 11గంటల నుంచి రాత్రి 10గంటల వరకు జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫెస్టివల్ (చేపల పండుగ) నిర్వహిస్తున్నట్లు, ఈఫిష్ ఫెస్టివల్‌లో వివిధ రకాల చేప ఉత్పత్తులు, వంటకాలు తయారు చేసి అమ్మనున్నట్లు, జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జె.భాస్కర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సిఎం కేసీఆర్ పాలన

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త** తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సిఎం కెసిఆర్ పాలన కొనసాగిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రామగుండం దశాబ్ది ప్రతి బాటను 27వ డివిజన్‌లో బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల రామగుండం ప్రజల ఆకాంక్షలను తాను ఎమ్మెల్యేగా గెలిచాక సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్‌ల సహకారంతో నెరవేర్చానని అన్నారు. 27వ డివిజన్‌లో 1.30కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, 336 మందికి ఆసరా ఫిన్షన్ ఇస్తున్నామని, 12 మందికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందజేశామని, 11 లక్షల రూపాయలు సిఎంఆర్‌ఎఫ్ కింద డివిజన్‌లోని ప్రజలకు అందించామని అన్నారు. తెలంగాణలో జరుగనున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అనంతరం డివిజన్‌లో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన బాపు లక్ష్మి రాజయ్యల కుమార్తె కోమలత వివాహానికి విజయమ్మ ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే పుస్తె, మట్టెలను అందజేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, జనగామ కవిత సరోజిని, నాయకులు అచ్చ వేణు, నూతి తిరుపతి, విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, సిద్ధార్థ్ తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో విద్యుత్, సాగునీటి రంగంలో ముందడుగు

### - మండు టెండల్లో చెరువుల్లో ఉట్టిపడుతున్న జలకళ
### - రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో విద్యుత్, సాగునీటి రంగంలో నవశకం ప్రారంభమై ముందడుగు వేశామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులు, సాగునీటి పారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సాగునీటి దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కౌశిక్ రెడ్డి హజరై మాట్లాడుతూ.... 20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుతో పాటు మరో 20 లక్షల ఎకరాలకు సాగునీరును అందించడానికి నిర్మాణం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు దేశ చరిత్రలో ఓ అపూర్వ కట్టడం అని, మండుటెండల్లో సైతం చెరువుల్లో జలకళ ఉట్టి పడుతుందని అన్నారు. ఒకనాడు చుక్క నీటి కోసం అలమటించిన తెలంగాణ ఇప్పుడు 20 కి రిజర్వాయర్లతో పూర్ణ కలశం వలె తునికిసలాడుతుందని అన్నారు. నేడు మనదే తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా విలసిల్లుతుందని అభివర్ణించారు. విద్యుత్ సాగు నీటితో పాటు రైతుకు పెట్టుబడి సహాయం కూడా అందించినప్పుడే సాగు సుసాధ్యమవుతుందని భావించిన సిఎం కేసిఆర్ రైతుకు పెట్టుబడి కష్టాలు తీర్చేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి యావత్ భారతదేశం యే తెలంగాణ వైపు దృష్టి కేంద్రీకరింప చేశాడని అన్నారు. రైతు బంధు పథకం కేంద్ర పాలకుల కళ్ళను సైతం తెరిపించిందని వాళ్ళు కూడా మన రైతుబంధు పథకాన్ని అనుసరించక తప్పని పరిస్థితి నెలకొందని అన్నారు. లోయర్ మానేర్ డ్యాం కింద హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో కాలువలు, చెరువులు, చెక్ డ్యాం ల ద్వారా 1,15,191ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మిషన్ కాకతీయ పథకంలో చెరువుల మరమ్మత్తు పనులు చేయడం వాటి సామర్థ్యం పెంచడం కాలువల ద్వారా చెరువులను నింపడం వాగుల మీద చెక్ డ్యాం నిర్మించడం ద్వారా నీటి నిలువ సామర్థ్యం పెరిగి భూగర్భ జలాల మట్టం 6 మీటర్లు పెరిగిందన్నారు. సిఎం కేసీఆర్ అంకురిత దీక్షతో సాగునీటి రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన హక్కులతో తెలంగాణలో వ్యవసాయం దండగ కాదు, పండుగని స్థాయికి చేరిందన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పుస్తకాలు ఏదో ఒక రూపంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న సిఎం కేసీఆర్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలపాల్సిన అవసరం తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్, ఏసిపి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వెంకట రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షురాలు కడవెరుగు మమత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం 9న లాంఛనంగా ప్రారంభం

### - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** బిసి కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా లాంఛనంగా ప్రారంభించాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి నుంచి ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వీడియో సమావేశంలో పాల్గొనగా, హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వీడియో సమావేశం నిర్వహించి, బిసి, కుల చేతి వృత్తుల వారికిఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశం నుంచరి కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి పాల్గొన్నారు. మంత్రి గంగుల కమలాకర్ రావు మాట్లాడుతూ జూన్ 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, జూన్ 9న ప్రతి నియోజక వర్గంలో ప్రారంభించాలని అన్నారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బిసి కులవృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందిస్తుందని, దీన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, డిఆర్‌డిఓ శ్రీధర్, బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్ తదితరులున్నారు.




# పెద్దపల్లిలో బిజెపి జెండా ఎగురేస్తాం

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలో బిజెపి జెండా ఎగురేస్తాం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చీకురాయి, భోజన్నపేట గ్రామాల ఎంపిటిసి మేకల రాజేశ్వరీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాయమల్లుతో సహా వంద మంది దుగ్యాల ప్రదీప్ కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురు స్థానంలో ఉంచేందుకు చేస్తున్న కృషికి ఆకర్షితులై బిజెపిలో చేరారని పేర్కొన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో బిజెపి ఆట మొదలు పెట్టిందని, ఇక బిజెపి జెండా ఎగురవేయడమే తరువాతయి అని అన్నారు. ఎక్కడ లేని విధంగా పెద్దపల్లి అసెంబ్లీలో మట్టి, ఇసుక మాఫియా స్థానిక ఎమ్మెల్యే నేతృత్వంలో విపరీతంగా కొనసాగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీలకు 14, 15 ఫైనాన్స్ ద్వారా ఇచ్చిన నిధులే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది ఏమీ లేదని, రైతులకు కూడా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు. అకాల వర్షాలతో రైతుల పంటలు దెబ్బ తిని నష్టపోయినప రైతులకు ఎకరానికి 10వేల రపాయలు ఇస్తానని చెప్పి నెలలు గడిచిన ఇంత వరకు ఎకరానికి కూడా నష్టపరిహారం ఇచ్చిన పాపాన పోలేదని, మన అసెంబ్లీలో కూడా ఎమ్మెల్యే పట్ల విసిగి పోయి ఉన్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అవినీతిపై, అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపైన ప్రజలు విసుగు చెందారని, పెద్దపల్లిలో కుటుంబ పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగేడు రాజేశ్వర్ రావు, అమరగాని ప్రదీప్ కుమార్, కారంగుల శ్రీనివాస్, పోల్సాని సంపత్ రావు, రాజమహంత కృష్ణ, బెజ్జంకి దిలీప్, ఎర్రోళ్ల శ్రీకాంత్, చిలివేరి మధుకిరణ్, నాగరాజు, సంపత్, వేల్పుల రమేష్, ముంజ రాజేంద్ర ప్రసాద్, గట్టుపల్లి సంతు, ఉండేటి ప్రభాకర్, అన్వేష్, కోదాడ రమణా రావు, తాత రాజు, కుకట్ల నాగరాజు, సాయి చరణ్, రాజేందర్, సంపత్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పాలనలో చెరువులు నిండుకుండలా మారాయి



**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత రైతులు వ్యవసాయ సాగు కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ పాలనలో చెరువులు నిండుకుండలా మారాయని,రైతులు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం సాగునీటి దినోత్సవాన్ని నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు ధర్మపురి వ్యవసాయ సాగుభూమి చాలా తక్కువగా ఉండేదని,ప్రస్తుతం 1 లక్ష 26 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు.ధర్మారం మండలంలోని కొన్ని గ్రామాల్లో సాగునీరు కోసం కొందరు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రాజెక్టులు పూర్తయ్యాక త్వరలోనే వారి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ధర్మపురిలోని చింతామణి చెరువును రూ.1.30 కోట్లతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని,నియోజకవర్గంలోని మండలాల్లో వ్యవసాయ సాగుకోసం చెక్‌డ్యామ్‌లు నిర్మాణం చేయడం జరిగిందని,మరికొన్ని నిర్మాణాలు త్వరలో చేపట్టి సాగు నీరు కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.గత ప్రభుత్వాల పాలకులు కేవలం మాటల వరకు మాత్రమే ఉండేవారని రైతుల సంక్షేమం ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుచూపుతో రైతులకు సాగునీరు అందించే విషయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడంతో పాటు కుంటలు చెరువులను అభివృద్ధి చేశారని రైతుల క్షేమంగా ఉంటేనేరాష్ట్రం క్షేమంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జగిత్యాల అదనపు కలెక్టర్ లత, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సత్తమ్మ,ధర్మపురి బుగ్గారం జెడ్పిటిసి సభ్యులు బత్తిని అరుణ,బాధినేని రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ ఖాతా వివరాలు పూర్తి స్థాయిలో డిజిటలైజ్

**- సిఎంపిఎఫ్ కేంద్ర కమీషనర్ వికె మిశ్రా**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** దేశంలో గల దాదాపు 3లక్షల మంది బొగ్గు గని కార్మికుల కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) ఖాతా వివరాలను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయనున్నామని, అతి త్వరలో ఒక యాప్ కూడా అందుబాటులోకి తీసుకు రానున్నామని, దీని వల్ల ప్రతీ కార్మికుడు తన సెల్‌ఫోన్‌లోనే పూర్తి స్థాయి సమాచారం అందుబాటులోకి వస్తుందని సిఎంపిఎఫ్ కేంద్ర కమీషనర్ వికె మిశ్రా తెలిపారు. బుధవారం గోదావరిఖనిలో సింగరేని యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులతో కలిపి నిర్వహించిన త్రైపాక్షిక సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్థాయి డిజిటలీకరణకు ప్రతి కంపెనీ నుంచి కార్మికుల సమాచారం, నామినీల సమాచారం వెంటనే అందజేయాలని కోరారు. అలాగే కార్మిక సంఘాల అభిప్రాయాలను తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ పర్సన్, ఫైనాన్స్ ఎన్.బలరాం మాట్లాడుతూ కంపెనీలో కార్మికులకు సిఎంపిఎఫ్‌ను పదవీ విరమణ చేసిన వెంటనే అందజేసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ప్రతి ఏరియాలో రిటైర్డు అయిన కార్మికుల ఫించన్ తదితర సమస్యల పరిష్కారానికి ఏరియా టర్మినల్ బెన్‌ఫిట్ సెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కార్మికులకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే వారం రోజుల్లో పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దాదాపు 20 ఏళ్ల తరువాత సింగరేణిలో సిఎంపిఎఫ్ కేంద్ర కమీషనర్ ఆధ్వర్యంలో త్రైపాక్షిక సమావేశం




నిర్వహించడంపై అభినందనలు తెలిపారు. అలాగే పదవీ విరమణ పొందిన కార్మికులు ఎదుర్కొంటున్న పిఎఫ్, ఫించన్ సమస్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో జిఎంలు చింతల శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్‌సి కె.బసవయ్య, ఈఈ అండ్ సిఎస్ఆర్ ఎ.కుమార్ రెడ్డి, ఫైనాన్స్ సుబ్బారావు, సిఎంపిఎఫ్ రీజనల్ కమీషనర్ శ్రీ హరి పచౌరి, అసిస్టెంట్ కమీషనర్ కనకమ్మ, ఎజిఎం ఐఆర్ కవితా నాయుడు, టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, వివిధ కార్మిక సంఘాల నాయకులు జనక్ ప్రసాద్, రియాజ్ అహ్మద్, మందా నర్సింహ రావు, యాదగిరి సత్తయ్య తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గొప్ప ఇంజనీర్ : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**- రైతులు బాగుంటేనే సుభిక్షం**



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్యలు లేకుండా చేసిన ఒక గొప్ప ఇంజనీర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌యని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కావేరి గార్డెన్స్‌లో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ స్థాయి సాగునీటి దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బాగుంటేనే పొలాలు పచ్చగుంటాయని, పొలాలు పచ్చగుంటేనే రాష్ట్రం పచ్చగుంటాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికలు తీసి నిండు వేసవిలో సైతం జలకళతో చెరువు ఉన్నాయని, ఈ నీటి సామర్థ్యంతో తెలంగాణ రాష్ట్రమంతా నీటి వనరులను సమకూర్చుకున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేసి, రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారని, రైతులు బాగుంటేనే దేశాలు, రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. గతంలో గొలుసుకట్టు చెరువు ఉన్నాయని, ప్రతి చెరువులో కోట్ల రూపాయలతో పూడికలు తీసి నీటి నింపామన్నారు. ఎసారెస్పీ ప్రాజెక్ట్ నుండి నీరు రాకపోయినా, కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి రివర్స్ పంపింగ్ ద్వారా రోజురే రెండు టీఎంసీలు నీటిని తెచ్చుకునే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసుకున్నామన్నారు. పోచంపాడ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసినపుడు 10ఏళ్లకు నీరు రాలేదని, కేవలం 3ఏళ్లలో రివర్స్ పంపింగ్ ద్వారా వరదకాల్వలు నిండు కుండగా ఉంటుంది. కోరుట్ల నియోజకవర్గంలోని చివరి గ్రామంలోని ప్రతి ఎకరానికి నీరు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. రైతులంతా గురువారం నిర్వహించే చెరువుల పండుగలో పాల్గొనాలని కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 10సంవత్సరాల నుండి అన్ని వర్గాల ప్రజలు, రైతులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మకరంద, ఆర్డీఓ వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ లావణ్యరాజేష్, సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ తోట నారాయణ సరోజఆదిరెడ్డి, మారుసాయిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్రావ్‌లతో పాటూ ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 10న జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వెంకటేశ్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని కోర్టులలో జూన్ 10న జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేశ్ తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని కోర్టులలో ఈనెల 10న ఉదయం 10 గంటలకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కె.వెంకటేశ్ తెలిపారు. సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వాహనాల చట్టానికి సంబంధించిన కేసులు, బ్యాంకు కేసులు, చిట్ ఫండ్ కేసులను, ఇరు పక్షాల సమ్మతితో పరిష్కరించబడునని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.



## సికింద్రాబాద్.. నాగపూర్ వందేభారత్ రైలు
# జమ్మికుంటలో ఆపాలి.. ప్రజల డిమాండ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ నుండి ఇప్పటికే పలు ప్రాంతాలకు రెండు సూపర్ ఫాస్ట్ వందేభారత్ రైళ్లను ప్రారంభించింది. సికింద్రాబాద్ నుండి మూడో వందేభారత్ రైలును అత్యధికంగా ప్రయాణించే సికింద్రాబాద్-నాగపూర్ మధ్య నడిపేందుకు రైల్వే శాఖ సిద్ధం అయింది. అందులో భాగంగానే నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్-నాగపూర్ ట్రైల్ రన్ నడిపినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ నుండి బయలుదేరుతున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఖాజీపేట, రామగుండం, సిర్పూర్ కాగజ్‌నగర్, బలార్షా స్టేషన్‌లలో ఆల్టింగ్ పాయింట్లు నిర్ధారించినట్లు తెలియవచ్చింది. తెలంగాణ ప్రాంతంలో అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట రైల్వేస్టేషన్ ఆదాయంలో అగ్రగామి. కరీంనగర్ జిల్లా జగిత్యాల, సిరిసిల్ల రాజన్న జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఈ నాలుగు జిల్లాలకు చెందిన ఈ ప్రాంత రైల్వే ప్రయాణికులు ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) గోదాములు వందలాది మంది సిబ్బంది, దక్షిణ భారతదేశంలో రెండోవ కాటన్ మోడల్ మార్కెట్ (సిసిఐ), స్టేట్ వేర్‌హౌసింగ్ గోదాములు, ప్రభుత్వ, ప్రైవేట్, కార్పోరేట్ విద్య సంస్థలు, కోల్‌బెల్ట్ ఏరియా ఉద్యోగులు రోజుకు సుమారు ఐదు వేల మంది ఇక్కడి నుండి ప్రయాణిస్తుంటారు. వందేభారత్ రైలు బండి జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో ఆల్టింగ్ పాయింట్ ఇస్తే రోజుకు వేలాది రూపాయల ఆదాయం వస్తుందని, ఈ స్టేషన్‌లలో ఈ బండి ఆపాలని దానికి పూర్తి బాధ్యతలు రాష్ట్ర భారతీయ జనాతా పార్టీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు స్వీకరించి ఈ ప్రాంత ప్రజానికానికి ఈ రైలు బండి సౌకర్యం కల్పించాలని వినియోగదారుల ఫోరం అధ్యక్షులు నోముల మహేందర్‌రావు విజ్ఞప్తి చేసారు. గత 40 సంవత్సరాలుగా ఈ రైల్వేస్టేషన్‌లో ఆగిన పలు ఎక్స్‌ప్రెస్‌లు 2021 కరోనా కాలం నుండి ఆల్టింగ్ నిలిపివేయడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. వందేభారత్ రైలును జమ్మికుంటలో ఆల్టింగ్ ఇవ్వకపోతే ఎన్ని రకాల ఆందోళనలకైనా సిద్ధమని ఈ ప్రాంత ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## వార్తకు స్పందన
# ఆక్రమణకు గురైన దేవాలయ భూమిని స్వాధీనం చేసుకున్న దేవాదాయ శాఖ అధికారులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అన్యక్రాంతమవుతున్న రెవెన్యూ దేవాలయ భూములు అనే కథనం ఏప్రిల్ 14న ప్రచురణ కాగా దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు అక్రమ నిర్మాణాలను మే 11నాడు పరిశీలించి వెంటనే తొలగించాలని జగిత్యాల ఈవో వేణుగోపాల్‌కు ఆదేశాలు జారీ చేశారు.కాగా జగిత్యాల పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం,ధర్మశాల యొక్క 170 సర్వే నెంబర్ భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు దేవాలయ ఈవో వేణుగోపాల్ తెలిపారు.దేవాలయ శాఖ,ఉన్నతాధికారుల సూచనల మేరకు మంగళవారం దేవాలయ ఈవోపి వేణుగోపాల్,జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రవి కిషన్ ఆధ్వర్యంలో కూల్చివేసి ఒక అక్రమ కట్టడం యొక్క ఆడ కుటుంబ సభ్యులు అడ్డుపడగా ఆ ఇంటి సమాను ఖాళీ చేయించి ఇంటిని సీజ్ చేసి దేవాదాయ శాఖ స్వాధీనంలోకి తీసుకోని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారులు సదయ్య, మారుతి, కాంతరెడ్డి, కరీంనగర్ డివిజన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, దేవాలయ సిబ్బంది, జగిత్యాల, పెగడపల్లి, గొల్లపల్లి, రాయికల్, ధూపదీపనైవేద్యం అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ, దేవాలయ భూములు

# భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా సాగునీటి రంగంలో తెలంగాణ అభివృద్ధి




**వేములవాడ, ప్రభాతవార్త :** భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా సాగునీటి రంగంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు సాగునీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. వేములవాడ నియోజకవర్గం లక్ష ఎకరాలకు సాగునీరు అందించబోతున్నామని ఇప్పటికే 2017 నుండే ఎల్లంపల్లి ద్వారా 55 వేల ఎకరాలకు వేములవాడ, చందుర్తి, రుద్రంగి వరకు సాగునీరు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కోనరావుపేట మండలం అత్యంత కరువు ప్రాంతమని వేలాది మంది పోరాటాలు చేసిన తర్వాత తెలంగాణ వచ్చిన తర్వాత వారి ఆకాంక్ష నెరవేరడం లనేది చాలా సంతోషకరమైన విషయమన్నారు. మా తండ్రి రాజేశ్వర్‌రావు చిరకాల కోరిక నిమ్మపల్లి ప్రాజెక్టు కొరకు 100 రోజులు పాదయాత్ర చేశారని అన్నారు. కానీ ఆ రోజుల్లో 2500 ఎకరాలు స్థిరీకరణ చేయడం అనేది మామూలు విషయం కాదని త్వరలోనే నిమ్మపల్లి ప్రాజెక్టు కూడా పూర్తి కాబోతుందన్నారు. రానున్న రోజుల్లో కోనరావుపేట మండలం ఒక్క వేములవాడ నియోజకవర్గానికే కాదు సిరిసిల్ల నియోజకవర్గానికి కూడా సాగునీరు అందించబోతుందన్నారు. ఇప్పుడు కాళేశ్వరం అంత పెద్ద ప్రాజెక్టు అప్పట్లో 1969 నుండి 1971 వరకు సిరిసిల్ల పాత తాలూకాలో ప్రతి గ్రామానికి కరెంటు ఇవ్వాలనే ఉద్దేశంతో 170 కోట్లతో సెస్ ప్రాజెక్టు ఇక్కడకు రావడం అనేది దేశమే అబ్బురపడే విషయమని విప్లవాత్మకమైన మార్పులు ఈ గడ్డపై జరిగాయన్నారు. కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాలకు 100 కిలోమీటర్లు ఉన్న వరద కాలువను రిజర్వాయర్‌గా మార్చుకొని ఒటిలు పెట్టుకొని 18 వేల ఎకరాలు స్థిరీకరణ చ ఏసుకున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కలికోట సూరమ్మ ప్రాజెక్టు మంజూరు తెలిపారని 8 నెలల్లో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అన్నారు. ఇప్పుడు నీటి లభ్యత కాదు సమస్య నీటిని ఒడిసి పట్టి భవిష్యత్తు కొరకు ఉపయోగించుకోవాలనే సవాల్ మనముందు ఉన్నదన్నారు. వేల కోట్లు పెట్టి కరెంటు కొంటున్నామని నీటిని ఒడిసిపట్టి కరెంటు ఆదా చేస్తే కోట్ల భారం తగ్గుతుందన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి కోల్పోయిన అర్బన్ మండలానికి దళితబంధు ద్వారా 100 యూనిట్లు మంజూరు చేస్తామని అంతేకాకుండా రాబోయే బిసి బంధులో కూడా సింహభాగం వేస్తామని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక , మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీటీసీలు మ్యాకల రవి, నాగం భూమయ్య, గట్ల మీనయ్య, ఏశ వాణి, ఎంపిపిలు దోసకంటి ఉమాదేవి, జవ్వాజి రేవతి, గంగం స్వరూప, చంద్రయ్యగౌడ్, బైరగోని లావణ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, డైరెక్టర్లు ఆకుల దేవరాజం, పొన్నాల శ్రీనివాసరావు, రేగులపాటి హరిచరణ్‌రావు, ఆకుల గంగారాం, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించిన నాగారం గ్రామం

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు చేయటంలో నిర్లక్ష్యంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని డబ్బులు చెల్లించకపోవటం అదేవిధంగా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవటాన్ని నిరసిస్తూ మండలంలోని నాగారం గ్రామపంచాయతీ పక్షాన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను బహిష్కరిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బూడిద మల్లేశ్ ముఖ్యమంత్రికి బుధవారం లేఖ రాశారు. ధాన్యం కొనుగోలులో తరుగు పేరుతో దోపిడి చేస్తున్నారని కొనుగోలుచేసి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయక పోవటంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈవిషయంపైన ఎంతమంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. వర్షాకాలం ప్రవేశిస్తుండటంతో ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నిలువలు పేరుకపోయి ఉన్నాయని ఆయన తెలిపారు. ఒకవైపు రైతులు కన్నీరుపెడుతుంటే మరోవైపు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవటం సమంజసంగా లేదన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీలకు ప్రభుత్వం బకాయిపడ్డ న నిధులు రూ.1190కోట్లు విడుదల చేస్తామని మంత్రులు చెప్పినా ఇంతవరకు నిదులు విడుదల చేయలేదన్నారు. గతంలో ఆకాల వర్షాలకు పంటనష్టపోయినవారికి పరిహారం ఇస్తానని చెప్పినా ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. రైతులు గ్రామపంచాయతీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటానికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించాలని గ్రామసభలో తీర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు.

## సాగునీటి దినోత్సవం జరుపుకునే అర్హత ఈ ప్రభుత్వానికి లేదు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త :** సాగునీటి దినోత్సవం జరుపుకునే అర్హత ప్రభుత్వానికి లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి నుండి పట్టణం మీదుగా మర్రిపెల్లి రిజర్వాయర్ వరకు బైక్ ర్యాలీ చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్లంపల్లి శ్రీపాద సాగర్ స్టేజ్ టు ఫేస్ వన్‌లో ఈ ప్రాంతానికి దివంగత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి 1730 వేల కోట్లు మంజూరు చేసినా దానిలో ఈ ప్రాజెక్టు కూడా ఉందని కేవలం ఫాజుల్ నగర్ ప్రాజెక్టు వేములవాడ రూరల్ చందుర్తి మండలం ఒక పార్టులో ఉన్నటువంటి చెరువులు మాత్రమే నింపారన్నారు. నేడు శాసన సభ్యుడు అని చెప్పుకుంటున్న నాయకుడు అబద్దాల మాట మాట్లాడుతూ 55 వేల ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని చెబుతున్నాడని, సాగునీరు 55 వేలకు ఎక్కడ ఇచ్చావని అని ప్రశ్నించారు. వేములవాడ నియోజకవర్గంలో అనేక పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తాత ముత్తాతలు కట్టిన చెరువుల కాడ మీరు చెరువుల పండుగ చేయడానికి మీకు ఏ అర్హత ఉందని వారన్నారు. రైతులను, ప్రజలను మాయ చేయడమే ఈ చెరువుల పండుగ అన్నారు. దశాబ్ది ఉత్సవాలు 10 సంవత్సరాలు దాటిన తర్వాత తీసుకోవాలి కానీ ఈ ప్రభుత్వం మళ్లీ వస్తుందో రాదోనని ముందుగానే ఈ దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్నారని అన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని ఇంకా ఆరుమాసాల్లో ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు. లేకుంటే ఆరు మాసాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వెంటనే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు సంగ స్వామి యాదవ్, సోయినేని కరుణాకర్, బొడ్డు రాములు, రొండి రాజు, దానే వేణు, బండ శ్రీనివాస్, బత్తిని ఎల్లయ్య, మానుపాటి పర్శరాములు, జాగిరి సురేష్, చిలుక ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, చందుర్తి మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, చిలువేరి శ్రీనివాస్‌గౌడ్, నాగుల విష్ణు, సాయిని అంజయ్య, కూర దేవయ్య, మండే రాజు, రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముడికె చంద్రశేఖర్, ఎర్రం రాజు, శ్రీనివాసరావు, బోనాల రమేష్, దేవరాజు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. రమనీయం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం

**- భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం...**



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆలయంలో బుధవారం స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. మంగళశారం నుండి గురువారం వరకు మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం ఆలయంలో అంకురార్పణ, రక్షాబంధనం, పుణ్యాహవచనం, హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ఉదయం 11.15 నిమిషాలకు స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత చైర్మన్ జేపీ రావు దంపతులు కళ్యాణతంతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఎస్ఈ గోవిందరావు, ఎంపీపీ బైరగోని లావణ్య రమేష , సర్పంచ్ చిలుక అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, టిఆర ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, సింగిల్విండో చైర్మన్ కిషన్‌రావు, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. సర్పంచ్ చిలుక అంజిబాబు, నాయకులు జువ్వాడి అనిల్‌రావు, బాణాల రవీందర్రెడ్డి, బాబురావు, బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరిగాయి. ఈ కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## బిఆర్ఎస్ నేతకు పరామర్శ

**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్‌రెడ్డిని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, సింగిల్విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవిలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మదన్‌రెడ్డి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జనశక్తి నక్సలైట్ల పేరుతో అమాయక ప్రజలను బెదిరిస్తే కఠిన చర్యలు

**- డీఎస్పీ నాగేంద్రచారి**



**వేములవాడ, ప్రభాతవార్త :** జనశక్తి నక్సలైట్ల పేరుతో అమాయక ప్రజలను బెదిరిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు. జనశక్తి నక్సలైట్ల పేరుతో బెదిరించిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడకు చెందిన మానుక కుంటయ్య, సిరిసిల్లకు చెందిన పోకాల సాయి అనే ఇద్దరు వ్యక్తులు వేములవాడకు చెందిన తిరుపతి అనే వ్యక్తికి ల్యాండు అమ్ముతామని 10 లక్షలు తీసుకొని అమ్మకుండా మోసగించాలనే ఉద్దేశ్యంతో ఆ ల్యాండ్‌ని కుంటయ్య బిడ్డపేరు మీద మార్చి తిరుపతికి అమ్మకుండా తన డబ్బులు తనకు ఇవ్వకుండా లేటు చేయగా డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినందుకు తాము మాజీ జనశక్తి నక్సలైట్లమని నువ్వే ఇంకా అదనంగా మాకే డబ్బులు ఇవ్వాలని గతంలో సుద్దాల ప్రభాకర్‌రావును చంపామని, డబ్బులు అడిగితే నిన్ను కూడా అదేవిధంగా చంపుతామని బెదిరించగా తిరుపతి వేములవాడ టౌన్‌లో ఫిర్యాదు చేయగా వారిద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. జనశక్తి నక్సలైట్ల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ డబ్బులు వసూలుకు పాల్పడే వారిపై, జనశక్తి పేరు మీద ఎవరైనా ఫోన్ కాల్ చేసి బెదిరిస్తే సమాచారం అందించాలని వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎవరూ భయపడవద్దని, అలాంటి సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్‌లో గానీ జిల్లా పోలీసు కార్యాలయంలో గానీ సమాచారం ఇస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో కల్వర్టు నిర్మాణం పనులను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానస రాజులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నాణ్యతతో కల్వర్టును నిర్మించాలన్నారు. కల్వర్టును నిర్మాణానికి నిధులను మంజూరు చేసిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు నక్క బబిత, పన్యాల లత, దుబ్బాక లత, గుర్రం వేణు, బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డి, గుర్రం కిషన్‌గౌడ్, అమరగొండ ప్రశాంత్, పన్యాల దుర్గారెడ్డి, తంగళపల్లి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర పెంపుతో రైతులకు ప్రయోజనం శూన్యం

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్ రెడ్డి

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలలో వరి, మొక్కజొన్నకు కేవలం వరికి రూ.143లు, మొక్కజొన్నకు రూ.128లు ప్రకటించడం చాలా దారుణమని బ్లాక్ కా ంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ సింగిల ్ విండో చైర్మెన్ అల్లూరి మహేంధర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత సం.తో పోలిస్తే ఈ స.నికి పెట్టుబడిగాని , ఎరువులు గాని, విత్తనాలు గాని ధరలు రెండింతలు అయ్యాయని కానీ నేడు ప్రకటించిన మద్దతు ధర చూస్తే కేంద్రం రైతులపై ఇంత వివక్ష చూపిస్తుందో అర్థం అవుతుందన్నారు. గత సం.మే రాష్ట్ర ప్రభుత్వం వరికి రూ.2500, మొక్కజొన్నకు రూ.2500 ఇవ్వాలని సిఫారసు చేస్తే గత సం. రూ.50లు ఈ సం. రూ.140ల పెంపు ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో నియమించిన స్వామినాథ్ కమిటి సిఫార్సులను ఇప్పటివరకు అమలు చేయకపోవడం చాలా దారుణమని రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు రైతులను నట్టేట ముంచుతున్నాయని ఎద్దేవా చేశారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా ఎరువులు డిఎపి వాడుతారు కాబట్టి అట్టి ధరలను అదుపులో ఉంచుతూ దక్షిణ భారతదేశంలో వాడే ఎరువులు 20-20ను డిఎపికి సమానంగా ధర పెంచడం ఎంతవరకు సమంజసం దీనిని బట్టి చూస్తే దక్షిణ భారతదేశం రైతులపై బిజెపి ప్రభుత్వం వివక్ష చూపుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులు తీసుకున్న నాలుగు శాతం వడ్డీ మాఫీని ఇంతవరకు చెల్లించలేదని తక్షణమే నాలుగు శాతం వడ్డీని మాఫీని చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులు తగిన బుద్ధి చెబుతారాని హెచ్చరించారు.



# బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి పెద్దపల్లి డీఈవో మాధవి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని పెద్దపల్లి డీఈవో మాధవి అన్నారు. బుధవారం మండలంలోని లలితపల్లె,ఎలిగేడు,సుల్తాన్‌పూర్ గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో 15 మంది విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఒప్పించారు. ఎలిగేడు మండల వనరు కేంద్రంలో రికార్డులను, యూనిఫామ్ లను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ లాంఛనంగా ప్రారంభించారు.బడిబాట కార్యక్రమాన్ని ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న ఎంఈవో కవితను అభినందించారు. వీరి వెంట సమగ్ర శిక్షణ సెక్టోరల్ అధికారి పిఎం షేక్,ఎంఈవో కవితలతో పాటు పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# వైభవంగా బీరన్న కమరావతి కళ్యాణ మహోత్సవం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరన్న కమరావతి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒగ్గు పూజారుల మంత్రోచ్ఛలల మధ్య శ్రీ బీరన్న కమరావతిలకు కళ్యాణాన్ని జరిపించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కల్ని చెల్లించుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై శ్రీ బీరన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి ఎంపీపీ రమాదేవి,వైస్ ఎంపీపీ రమేష్,ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణుగోపాలరావు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుక్కారెడ్డిలు కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణులు వేరువేరుగా శ్రీ బీరన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వేల్పుల గట్టయ్య, సతీష్,దండ వెంకటేశ ్వర్లు,శ్రీనివాస్‌గౌడ ్,సాయినాథ్,జెట్టి సతీష్‌లు పాల్గొన్నారు.



# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం ఇరిగేషన్‌డే సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మండలంలో గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్నపల్లి గ్రామంలో కేసిఆర్ చిత్రపటానికి,రాయపేట ప్రాజెక్టు నిర్మించిన ఫార్మర్ ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈద శంకర్‌రెడ్డి స్వయంగా రైతుబిడ్డ కనుక రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా రాయపేట గుట్టల నందు రాయపేట ప్రాజెక్టు నిర్మించి మండలంలోని 20 చెరువులు మండే ఎండాకాలంలో కూడా నిండుకుండల్లా ఉంటున్నాయి. తద్వారా రైతుల భావుల్లో భూగర్భ జలాలు పెరిగి మాకు రెండు పంటలు పుష్కలంగా పండి రైతులందరూ చాలా సంతోషంగా ఉంటున్నారు. ఈద శంకర్ రెడ్డి చేసిన కృషిని మేము ఎన్నటికి మర్చిపోలేని సేవ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడెపు జనార్ధన్ రెడ్డి,వార్డు సభ్యులు ఆవుల తిరుపతి,నాయకులు నల్ల రాజిరెడ్డి,బద్రి ముస్కు కొండల్‌రెడ్డి,ముస్కు రాములు,అనుముల రాజయ్య, అనుముల సంజీవ్,కుందేళ్ళ రవి,హరిష్,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






# వేగురుపల్లిలో రైతులకు అవగాహన సదస్సు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని వేగురుపల్లి గ్రామంలో పశు గ్రామీణ అభివృద్ధి ఆదేశాల మేరకు గ్రామ గోపాలమిత్ర ఆధ్వర్యంలో గ్రామ పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ కనుకుంట్ల సంగీతఅభిలాష్ మాట్లాడుతూ ఆడ దూడలు జన్మించే విధంగా వీర్యం అందుబాటులోకి రూ.600 విలువ గలిగే ఇంజక్షన్ అందుబాటులోకి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రూ.250లకే వీర్యాన్ని అందించడం జరుగుతుందని పాడి రైతులు సద్వినియేగం చేసుకోవాలని కోరారు. మేలు జాతి ఆడ దూడలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జానీ, గుండేటి అరుణ్‌సాగర్, గ్రామపంచాయితీ కార్యదర్శి మౌనిక, కారోబార్ రంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

**మానకొండూర్, ప్రభాతవార్త :**



గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని గ్రామసర్పంచ్ నర్మెట వసంతవీరయ్య, సిడిపిఓ సబిత అన్నారు. బుధవారం మండలంలోని పచ్చునూర్ గ్రామంలో సామూహిక శ్రీమంతాలు, అక్షరాబ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నర్మెట వసంత, కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యసేవ అందిస్తుందన్నారు. అనంతరం అక్షరాభ్యాసం, సామూహిక శ్రీమంతాలు, అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపటీసీ గోపు మధుసూదనారెడ్డి, ఉపసర్పంచ్ వేణు, పంచాయితీ కార్యదర్శి అమృతవర్షిని, వార్డు సభ్యులు సదానందం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అరుణ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు తీర్చాలని ఎఇ కి వినతి

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని 2వ వార్డులో పలు విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని వాటిని తక్షణమే తీర్చాలని విద్యుత్ శాఖ ఏఇ భూమయ్యకు 2వ వార్డు కౌన్సిలర్ మాడూరి శ్రీనివాస్ వినతి పత్రం అందజేసి కోరారు. 2వ వార్డు పరిధిలో ఎన్‌టిఆర్ చౌరస్తా నుండి మార్కెట్ యార్డు రోడ్డులో చిన్నవి, విరిగిన ఐరెన్ కరెంటు స్థంబాల వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతున్నాయని అన్నారు. నిత్యం ప్రజలు ఈ దారిగుండా సంచరిస్తుంటారని వాటి స్థానంలో పెద్ద కరెంటు పోల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

# కేటిఆర్ క్రికెట్ కప్ విజేతలకు బహుమతుల ప్రదానం

**-బిఆర్ఎస్‌వి నవాజ్ ఆధ్వర్యంలో డెబ్బై టీముల, ఇరవై ఐదు రోజుల ఉత్కంఠకు తెర**



**ముస్తాబాద్, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు నవాజ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త కెటిఆర్ క్రికెట్ ట్రోఫీ సీజన్ వన్ పేరుతో నిర్వహించి క్రికెట్ పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి పాల్గొన్న డెబ్బై టీముల ఇరవై అయిదు రోజులుగా సాగిన క్రికెట్ పోటీలు బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో ముగిసాయి. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డ సిరిసిల్ల షాదాబ్ లెవెన్ టీం వర్సెస్ ముస్తాబాద్ స్టూడెంట్ పవర్ టీంలలో సిరిసిల్ల షాదాబ్ లెవెట్ టీం విజేతగా నిలిచింది. కార్యక్రమానికి బహుమతులు ప్రదానం చేయడానికి ముఖ్య అతిథిగా రైతు బంధు మండల అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల రావు హాజరవగా, మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహకుడు బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు నవాజ్ మాట్లాడుతూ కార్యక్రమానికి రూపకల్పన చేసింది నేనైనా నన్ను వెన్నంటి ప్రోత్సహించి ప్రైజ్ మనీ 30వేల రూపాయలు ఎంపీపీప శరత్ రావు, ట్రోఫీలు మెడల్స్ కోసం రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు 15వేల రూపాయలు అందించి నన్ను ప్రోత్సహించారని, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి 25 రోజుల పాటుగా నాకు సహకరించిన బిఆర్ఎస్ వి విద్యార్థి విభాగానికి, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ అత్యంత పిన్న వయస్సులోనే నవాజ్ చాలా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారని, అందులో భాగంగా ఈ జిల్లా వ్యాప్త కెటిఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ అయితేనేమి, వారి సోదరీ కీర్తి శేషులు కుమారి తస్లీమా అంజుమ్ పేరుతో ట్రస్ట్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. నవాజ్‌కు బిఆర్ఎస్ పార్టీ పెద్దల అండదండలు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ ఉంటాయని, మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం మండల నాయకులతో కలిసి కల్వకుంట్ల గోపాల్ రావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా ట్రోఫీతోపాటు 20వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందజేశారు. రెండవ బహుమతిగా రన్నర్ ట్రోఫీతోపాటు పది వేల రూపాయల బహుమతిని అందజేశారు. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో భాగంగా ఎండ తీవ్రతను తట్టుకోవడానికి క్రీడాకారులకు, క్రీడాభిమానులకు మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లు మాజీ ఎఎంసి చైర్మన్ శీలం జానాబాయి అందించారని, వారికి బిఆర్ఎస్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- పిసికెఎస్ జిల్లా అధ్యక్షులు ఐ.క్రిష్ణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
ఆర్ఎఫ్‌సిఎల్‌లో పని చేస్తున్న లోడింగ్, బ్యాగింగ్, స్టిచ్చింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టియు అనుబంధ పెద్దపల్లి కాంరటాక్టు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఐ.క్రిష్ణ డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో బుధవారం పిసికెఎస్ ఆర్ఎఫ్‌సిఎల్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో లోడింగ్, బ్యాగింగ్, స్టిచ్చింగ్ కార్మికుల సమస్యలపై జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్ పరిశ్రమలో లోడింగ్, బ్యాగింగ్, స్టిచ్చింగ్ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు అమలు కావడం లేదని, నాటి బ్రిటీష్ పాలకులు ఏ విధంగానైతే వెట్టి చాకిరి చేయించారో అదేవిధంగా ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ కాంట్రాక్టర్లు, యాజమాన్యం వేల కోట్ల రూపాయలు లాభాలు పొందుతూ విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారని అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం ఈ కార్మికులకు మూడు షిఫ్ట్‌ల విధానాన్ని తీసుకు రావాలని, స్కిల్డ్ కార్మికులుగా గుర్తించచాలని, కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులు,




సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జరిగే ఆందోళనలకు కాంట్రాక్టర్లు, యాజమాన్యామే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఈ.నరేష్, ఐద శ్రావణ్, తిప్పని రాంకీ, మర్రి శ్రావణ్, మేకల మహేందర్, ఆవుల రాకేష్ తదితరులున్నారు.

# ఆదిలాబాద్ ఎంపి సోయం బాబూరావు క్రైస్తవులకు క్షమాపణ చెప్పాలి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
క్రైస్తవులపై ఆదిలాబాద్ ఎంపి సోయం బాబూరావు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్రైస్తవులకు క్షమాపణ చెప్పాలని ప్లాస్టర్స్ డిమాండ్ చేశారు. జమ్మికుంట న్యూ విజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టర్స్ మాట్లాడుతూ.... ఆదిలాబాద్ ఎంపి సోయం బాబూరావు క్రైస్తవులపై వ్యతిరేకంగా మాట్లాడుతూ ఆ ప్రాంత క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని మీ గుండెల్లో బుల్లెట్లు దింపుతానని రెచ్చగొట్టే విధంగా మాట్లాడడాన్ని రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. క్రైస్తవుల పై చేసిన వ్యాఖ్యలను ఎంపి సోయం బాపురావు వెనక్కి తీసుకుని క్రైస్తవ సోదరులకు మీడియా ముందు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యూ విజన్ పాస్టర్స్ ఫెలోషిప్ జమ్మికుంట అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి జయరాజు, కోశాధికారి ప్రసాద్, పాస్టర్స్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ఫ్రీడం, గోల్డ్ డ్రాప్ ఆయిల్ రేట్లను తగ్గించాలి

**- జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ప్రజలు రోజువాడే నిత్యవసర వంట నూనె ధరలను ప్రభుత్వాలు తగ్గించాలని మొత్తుకున్నా సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీలు విజయ, గోల్డ్ విన్నర్, ఇతర కంపెనీలు తగ్గించప్పటికి ఫ్రీడం, గోల్డ్ డ్రాప్ కంపెనీలు లీటర్ కు 15,20 రూపాయలు ఎక్కువ వ్యత్యాసంతో ప్రజలకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని దీని వల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఆరోపించారు. కంపెనీల పై ప్రభుత్వం చర్యలు తీసుకుని ఆయిల్ రేట్లను ఇతర కంపెనీల వలె తగ్గించి విక్రయాలు చేసే విధంగా చూడాలని వాసు వడ్లూరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# 10న జగిత్యాలలో భారత్ బచావో సదస్సు

**మల్యాల, ప్రభాత వార్త:**
భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ఫోటోలు పంపుతున్న కేంద్ర ప్రభుత్వం వైఖరీని ఎండకట్టడానికి ప్రజా చైతన్యమే లక్ష్యంగా భారత్ బచావో కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు పేట భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన మల్యాల మండల కేంద్రంలో పలు సంఘాల నాయకులతో కలిసి జగిత్యాలలో ఈనెల 10న తలపెట్టిన భారత్ బచావో సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ పిట్టల నారాయణ, మహమ్మద్ షేక్, మల్యాల వైఏఎస్ అధ్యక్షులు మల్యాల దేవయ్య, నాయకులు నాగవేణి నరేష్, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో మిషన్ కాకతీయ ద్వారా పెరిగిన భూగర్భ జలాలు

**– మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో మిషన్ కాకతీయ ద్వారా పెరిగిన భూగర్భ జలాలు పెరిగాయని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండుగ కార్యక్రమం ఉన్నందున సాయంత్రం 6గంటల నుంచి పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు)పైన మున్సిపల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పనులను మున్సిపల్ కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమీషనర్, అధికారుల ద్వారా ఏర్పాట్లను చైర్ పర్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మనం సాధించిన ప్రగతిని పట్టణ ప్రజలకు వివరిస్తూ మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునర్ధికరణ చేసుకొని పట్టణ ప్రజలకు తాగునీరు, మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, అలాగే మత్స్య కార్మికులకు జీవనోపాధి కలిగించడం జరిగిందని, ఇందుకోసం కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు, మా వెన్నంటి ఉండి మమ్మిల్ని ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. రేపు సాయంత్రం 6గంటల నుంచి జరుగబోయే చెరువుల పండుగ కార్యక్రమంలో పెద్దపల్లిలోని అన్ని వర్గాల ప్రజలు, అలాగే మున్సిపల్, మెప్మా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ట్యాంక్ బండ్‌పై పనులను, కౌన్సెలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పరిశీలించి, తగిన ఏర్పాట్లను అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సెలర్ మాధవి, బిఆర్ఎస్ నాయకులు లైశెట్టి బిక్షపతి, ఫైదా రవి, తబ్రోజు ఖాన్, మేనేజర్ శివ ప్రసాద్, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, మత్స్య సహకార సంఘం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కులవృత్తులను ప్రోత్సహించిన ఘనత సిఎం కెసిఆర్‌దే

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కులవృత్తిని ప్రోత్సహిస్తూ వారి ఆర్థిక సంక్షేమానికి కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌లో రేణుక ఎల్లమ్మ ప్రాంగణంలో రీడింగ్ హాల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభ ఇంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సహకారంతో రామగుండం నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. జీవన విధానాలు మెరుగు పరిచే విధంగా తన కార్యాచరణను ముందుకు తీసుకెళ్తున్నానని ఆయన అన్నారు. తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నారని, తదనుగుణంగానే అన్ని వర్గాల సంక్షేమం వెల్లి విరుస్తుందని అన్నారు. కాగా రామగుండం నియోజక వర్గం అభివృద్ధిలో భాగంగా సుమారు 10లక్షలతో ఈ రీడింగ్ హాల్ నిర్మాణం చేట్టనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సకల జనులందరూ బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేను శాలువాతో ఈ సందర్భంగా సన్మానించారు. కార్య-కమంలో కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, తానిపర్తి గోపాల్ రావు, మాజీ అధ్యక్షుడు బాలసాని స్వామి గౌడ్, మోద సురేందర్ గౌడ్, కోట రవి గౌడ్, మూల అశోక్ గౌడ్, బెండె నాగభూషణం గౌడ్ తదితరులున్నారు.

# సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలి

**- ఎస్‌సిఇయు రాష్ట్ర అధ్యక్షులు**

**తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.




గతంలో కోల్‌బెల్ట్ ఏరియా శ్రీరాంపూర్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి ఇచ్చిన హామీల్లో కొన్నింటిని నెరవేర్చారని, కొన్నింటిని ఇంకా అమలు చేయలేదని, కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంతింటి కల నెరవేర్చాలని, ఎవరు నివసిస్తున్న క్వార్టర్ వారికే కేటాయించాలని, మారు పేర్ల మార్పు చేపట్టాలని, పెర్క్స్ పై ఇన్ కంట్యాక్స్ ను సింగరేణి యాజమాన్యామే చెల్లించాలని, డిపెండెంట్‌ల వయస్సు 35 నుంచి 40కి పెంచాలని, సింగరేణి కార్మిక కాలనీలకు మంచినీటి సమస్యను పరిష్కరించాలని, కాంట్రాకు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, జీవో నెంబర్ 22 జీతాలు అమలు పరచాలని, మైనింగ్, టెక్నికల్, ఈపి వారికి అండర్ గ్రౌండ్ నుంచి సర్ఫేస్‌కు వస్తే డిజిగ్నేషన్‌ను, బేసిక్ రక్షణ కల్పించాలని, సింగరేణికి కెటిపిఎస్, విద్యుత్, ఇతర సంస్థల నుంచి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాలని, ఏప్రిల్ 6, 2022న 6 సంఘాలతో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే అమలు పరచాలని, 11వ వేతన ఒప్పందం జులై 2023 నుంచరి అమలు జరుగుతుందని, 24 నెలల ఏరియర్స్ జులై నెలాఖరులో కార్మికులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 9న మళ్లీ శ్రీరాంపూర్ ఏరియాకు రానున్న సిఎం కెసిఆర్ వీటిపై యాజమాన్యంకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు మెండే శ్రీనివాస్, ఎస్.వెంకన్న, ఉల్లి మొగిలి, గుత్తికొండ గోపాల్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, ఎస్‌కె.గౌస్, నంది నారాయణ, వంగల శివరాంరెడ్డి, నర్వెట్ల నర్సయ్య, రవీందర్ రెడ్డి, తనుగుల సతీష్ తదితరులున్నారు.

## విశ్వబ్రాహ్మణులకు రూ.250కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- దరఖాస్తు చేసుకున్న అందరికీ రుణం ఇవ్వాలి**

**- వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా చారి**




పెద్దపల్లి, ప్రభాతవార్త.

దరఖాస్తు చేసుకున్న వారందరికీ కులవృత్తుల రుణం రూ.లక్ష మంజూరు చేయాలని విశ్వ బ్రాహ్మణ, విశ్వ కర్మ ఐక్య సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాలికోజు నర్సింహ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్లు గడిచినా విశ్వబ్రాహ్మణుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం పట్ల మండిపడ్డారు. రూ.250కోట్లతో విశ్వ బ్రహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. బిసిల పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చూపిస్తున్న వివక్షపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 55 ఏళ్ల పైబడిన వారికి పెన్షన్, ఇళ్లు లేని వారికి గృహ సదుపాయం తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బమోజు సురేందర్, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రమౌళి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెల్లోజు కవిత, ప్రధాన కార్యదర్శి కట్ట శైలజ, నాయకులు శ్రీరామోజు నర్సింహ చారి, వడ్కాపురం రమేష్, మేడారం లక్ష్మినారాయణ, నాగుల మల్యాల రవీందర్, ఎర్రోజు మాణిక్యాచారి, వేల్పురి రవీందర్, నాగుల మల్యాల ప్రసాద్, వడ్కాపురం నాగభూషణ చారి, అబ్బోజు కోటయ్య చారి తదితరులున్నారు.

## మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి

మంథని - ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దండి అంటూ మంథని ప్రభుత్వ బాలికల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. బుదవారం మంథని పట్టణంలోని విశ్వబ్రాహ్మణ వీధిలో వీరు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రవేట్‌బడులకు ధీటుగా ప్రభుత్వబడుల్లో విద్యాభోధన జరుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినిలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రెండు జతల స్కూల్ యూనిఫాం, సన్నబియ్యంతో మధ్యాహ్నభోజనం సదుపాయం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చౌదారపు శ్రీనివాస్, బిరుదు మధు, వేణుగోపాల్, కాయిత గోపాల్, రజిత, సీమ, జీనత్ పాల్గొన్నారు.

## సాగునీటి రంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

**- కాళేశ్వరం ప్రాజెక్టుతో తొలగిని సాగునీటి సమస్యలు**

**- ఎంపిపి కొండ శంకర్**

మంథని - ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటికోసం రైతులు పడరాని పాట్లుపడ్డారని తెలంగాణ సాదించుకున్న తరువాత సాగునీటి రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ఎస్‌ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సాగునీటి దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అపర భగీరథునిలాగా కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం మూడున్నర సంవత్సరాల కాలంలో నిర్మాణం చేసి గోదావరి జలాలతో సాగునీటిని తెలంగాణ రాష్ట్రం నలుమూలలకు విస్తరించారని వేసవికాలంలో కూడ చెరువులు మత్తడులు దూకుతున్నాయంటే ముఖ్యమంత్రి కృషి అభినందనీయమన్నారు. అదేవిధంగా మిషన్ కాకతీయ ద్వార చెరువులను అభివృద్ధి పర్చారని నేడు ప్రతి గ్రామంలో చెరువులు జలకళను సంతరించుకున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న సాగునీటి వ్యవస్థను చూసి దేశంలోని అనేక రాష్ట్రాలు ఇదే పద్దతులను అవలంభిస్తున్నారని ఆయన అన్నారు.. గతంలోని సాగునీటి వ్యవస్థకు నేటి సాగునీటి వ్యవస్థకు చాలా తేడా ఉందన్నారు. సాగునీటి సామర్థ్యం పెరుగటంతో రైతులకు పంటల దిగుబడులు అధికంగా వస్తున్నాయన్నారు. నేడు రైతులు పండించిన పంట ధాన్యం చేరవేయలేక లారీలు సరిపోవటం లేదన్నారు. రైతులకు ఒక పక్క సాగునీరు మరోపక్క ఉచిత విద్యుత్‌ను ముఖ్యమంత్రి అందిస్తుండటంతో పాటు పంటకు మద్దతుధరను కల్పించటం పట్ల తెలంగాణ రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. వీటితో రైతుబంధు, రైతుభీమాను అందిస్తుందన్నారు. కేవలం 9సంవత్సరాల్లోనే తెలంగాణ ఇంత అభివృద్ధి సాధించిందన్నారు. మరోసారి కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్ఈ కరుణాకర్, ఈఈ బలరామయ్య, డిఈ రమేశ్, ఏఇలు తిరుపతి, రఫీక్, రైతుబందు అధ్యక్షుడు పాపారావు, కౌన్సిలర్ వికె రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు



ముత్తారం, ప్రభాతవార్త.

తెలంగాణ ఏర్పాటు తరువాత ప్రభుత్వ వైద్య రంగంపై సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించారని, ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని అడవీ శ్రీరాంపనూర్ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ అన్నారు. బుధవారం ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ భోగం శిరీష పురిటి నొప్పులతో బాధ పడుతుండగా, ఆమెను కుటుంబీకులు మంథని మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించగా, వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. కాగా ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మదినిచ్చింది. సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ ఆసుపత్రికి వెళ్లి వైద్యులతో కలిసి కెసిఆర్ కిట్టును లబ్ధిదారురాలికి అందించారు. ఒకప్పుడు ప్రభుత్వ వైద్యం అంటేనే అమ్మో అన్న ప్రజలు ఇప్పుడు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వ వైద్యంలో అంతటి మార్పులు వచ్చాయని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం పెరిగిందని చెప్పారు. మహిళలు ప్రసవాల కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. ఆయన వెంట వార్డు సభ్యులు శ్రీనివాస్, మల్లేష్ తదితరులున్నారు.

## నిరుపేదలకు, వృద్ధులకు అండగా కొండ శ్రీనివాస్ గౌడ్



ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబం కట్కూరి బాలవ్వ కూతురు దివ్య వివాహం ఈ నెల 14వ తేదీన ఉన్నందున ఆ కుటుంబ పరిస్థితిని సుంచు గణేష్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్‌కు తెలుపగా, వెంటనే స్పందించారు. మాజీ ఉప సర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్ దివ్య వివాహానికి తనవంతు సహాయంగా యాభై కిలోల బియ్యం వితరణ చేశారు. అనంతరం మోహినికుంట గ్రామంలో వృద్ధులకు ప్రతి రోజూ సాయంత్రం వేళ రైతు బంధు మండల అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు టీ, బిస్కెట్ అందిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకునే కార్యక్రమంలో కొండ శ్రీనివాస్ పాల్గొని తనవంతు సహాయంగా మంగళవారం సాయంత్రం వృద్ధులకు ఇడ్లీ, టిఫిన్‌తోపాటు టీ, ఒక్కొక్కరికి 50 రూపాయలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దివ్య వివాహానికి సహాయం చేయడానికి కొండ శ్రీనివాస్‌తో వెళ్లిన ఎఎంసి మాజీ చైర్మన్ శీలం జాణాబాయి, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా ఆ నిరుపేద కుటుంబం పరిస్థితి చూసి చలించి, వారి వంతుగా కూడా కొంత ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో కరోనా సమయంలో పేషంట్లకు మండల వ్యాప్తంగా ఉచితంగా భోజనం పంపిణీ చేసిన శ్రీనివాస్ గౌడ్ తన సేవలను కొనసాగిస్తూనే ఉన్నాడు. కార్యక్రమంలో ముక్క మల్లయ్య, అన్వర్, భరత్, శేరయ్య, రాజేశం, కృష్ణ తదితరులున్నారు.

## సంకటాలు తొలగించే సంకటహార చతుర్థి

మంథని - ప్రభాతవార్త

సంకటహార చతుర్థిని పురస్కరించుకుని బుధవారం మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రతినెలకు ఒకసారి వచ్చే సంకటహార చతుర్థిరోజున భక్తులు దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సంకటహార చతుర్థి సందర్భంగా భక్తులు ఉపవాసాదీక్షలు చేపట్టుతారు, రాత్రి చంద్రోదయం అనంతరం వారు ఉపవాసాదీక్షను విరమిస్తారు. మంథని పట్టణంలోని తమ్మచెరువుకట్ట వీధిలో ఉన్న శ్రీ మహగణపతి దేవాలయానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ సందర్భంగా దేవాలయాన్ని దేవాలయం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సుందరంగా అలంకరించారు.

# గుండె నిండుగా సాగునీటి పండగా

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

తెలంగాణలో ప్రస్తుతం చెరువులు,కుంటలు,వాగులు,వంకలు,కాలువలు అన్ని మండు వేసవిలో కూడా జలకలతో కళకళాడుతున్నాయని రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్ ,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అల్గునూర్‌లో సాగు నీటిపండుగా బుధవారం నిర్వహించారు.ఏస్సా రెస్సీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రసమయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఒకప్పుడు తెలంగాణలో ఎటు చూసిన ఎడారిలానే కనిపించేదన్నారు.ఇప్పుడు అంతటా పచ్చదనంతో కళకళడుతుందని పేర్కొన్నారు.ఇదంతా స్వరాష్ట్ర సాధనతో,ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో సాధ్యమైందని పేర్కొన్నారు.అపరభగీథుడు,ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో తెలంగాణలో సాగునీటి దినోత్సవాన్ని పండుగలా జరుపుకుంటున్నామన్నారు. సాగునీటి దినోత్సవాన్ని నిర్వహిస్తామని కలలో కూడా అనుకోలేదని,తెలంగాణ రాష్ట్రం కోరుకున్నదే నీళ్ళు నిధులు,ఉద్యోగాల కోసమని తెలిపారు.తొమ్మదేళ్లలోనే ప్రపంచం ఆశ్చర్యపోయేలా తెలంగాణ రాష్ట్రన్నే ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు.ఒకప్పుడు మన నుండి వెళ్లే గలగల గోదావరి పారుతుండగా పచ్చని పంటలు ఉన్నాయని పిల్లలు ప్రశ్నిస్తే ఏమి చెప్పలేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.తెలంగాణ వస్తే కరెంట్ ఉండదని చేసిన సంఘటనలను గుర్తు చేశారు.తలాపునపారుతున్నగోదావరి మా చేను చెలకలు ఎండిన ఎడారి అని సామెత ఉందన్నారు.కాళేశ్వరం

# పీపుల్స్ ఆసుపత్రిలో పోషకాహారంపై అవగాహన సదస్సు

## - గర్బిణులకు పండ్లు పంపిణీ చేసిన వైద్యులు అఖిల, అర్చన

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండల కేంద్రంలోని పీపుల్స్ ఆసుపత్రిలో జీఎస్‌కె ఫార్మా సౌజన్యంతో పీపుల్స్ ఆసుపత్రిలో గర్భిణులకు న్యూట్రిషన్ పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతోజు శంకర్ మాట్లాడుతూ గర్భిణులకు ఈ మధ్య కాలంలో క్యాల్షియం, రక్తహీనత వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటి పరిష్కార మార్గంగా గర్భ నిర్ధారణ అయిన వెంటనే డాక్టర్లు చెప్పేటువంటి సలహాలు, సూచనలు పాటిస్తూ పోషకాహారాలు కలిగిన ఆకు కూరలు, పప్పు దినుసులు ఉండే వాటిని తీసుకోవాలని, అప్పుడే కడుపులో పెరిగే బిడ్డకు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు. ప్రతి నెల డాక్టర్లు సూచించే పద్ధతులను పాటిస్తూ ఫోలిక్ ఆసిడ్, ఐరన్ మాత్రలు తీసుకుంటూ డెలివరీ సమయంలో ఎదురయ్యే రక్తహీనత సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. డాక్టర్ చింతోజు అఖిల, డాక్టర్ అర్చనలు మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే మధుమేహం, థైరాయిడ్ వంటి పరీక్షలు చేయించుకోవాలని, వాటి ఫలితాల ఆధారంగా ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు వెసులు బాటు కలుగుతుందని అన్నారు. తరుచుగా ఆపిల్స్, అరటి పండ్లు, క్యాల్షియం,



ఐరన్ ఉండే వాటిని తీసుకోవాలని, నెలలు నిండిన గర్భిణులకు ఉమ్మ నీరు పోవడం, కడుపు నొప్పి లాంటి ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫార్మా ప్రతినిధులు, డాక్టర్ల బృందంతో కలిసి గర్భిణులకు ఉచితంగా మందులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫార్మా ప్రతినిధులు బి.శరత్ చంద్ర, ఎం.నరేష్, ఆసుపత్రి సిబ్బంది విజయ్, అజయ్, చంద్రకళ, లింగం, రాజు, రేఖ తదితరులున్నారు.

# అధ్వాన్నంగా మారిన కొత్తపల్లి బీటీ రోడ్డు

## అడుగుకో గుంతతో వాహనదారుల నరకయాతన పాదయాత్రలు చేసిన కానరాని ఫలితం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి బీటీ రోడ్డు అధ్వాన్నంగా మారింది. అడుగుకో గుంతతో వాహనదారులు నరకయాతక పడుతున్నారు. పాదయాత్రలు చేసిన ఫలితం కనిపించడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును డబుల్ రోడ్డు చేయాలని స్థానికులు పలు మార్లు విజ్ఞప్తులు చేసిన పట్టించుకున్న నాధుడు కరువయ్యారని ప్రాంత ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయ బీటీ రోడ్డు నుండి గ్రామ సరిహద్దు గల శిలాజినగర్ సరిహద్దు వరకు గల నాల్గు కీలోమీటర్ల రోడ్డు అధ్వాన్నంగా మారింది. అడుగడున గుంతలతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. దుబ్బాక మండల కేంద్రం నుండి కామారెడ్డికి ప్రధానమైన ఈ రహదారి అధ్వాన్నంగా మారి ఇబ్బందులు పడుతున్నామని ప్రాంత యువకులు పలు మార్లు అధికారులు, ప్రజాప్రతినిదులకు విజ్ఞప్తులు చేసిన ఫలితం కనిపించకపోవడంతో డబుల్ రోడ్డు నిర్మించాలని కోరుతూ ప్రాంత యువకులు పలు మార్లు ధర్నాలు, నిరసన బీక్షలు, పాదయాత్రలు



చేసిన సందర్బాలు ఉన్నాయి. ఆయిన ఫలితం కనిపించకపోవడంతో ఈ ప్రాంత ప్రజాప్రతినిదులు మంత్రి కెటిఆర్ దృష్టికిసైతం తీసుకెళ్లారు. అధ్వాన్నమైన రోడ్డుతో తిప్పలు తప్పడంలేదని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. దుబ్బాక నుండి కొత్తపల్లి మీదుగా కామారెడ్డికి నడిచే బస్సు డ్రైవర్లు సైతం రోడ్డు బాగులేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణం మంత్రి కెటిఆర్ స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రాంత ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ

**చింతపల్లి,7జూన్,ప్రభాతవార్త:**

గీత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని కల్లు గీత కార్పోరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. చింతపల్లి మండలం మదనాపురం గ్రామానికి చెందిన ముద్దం వెంకటయ్య కల్లు గీత వృతి చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందగా, దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సహాయంగా 25వేల రూపాయలు టాడి కార్పోరేషన్ నుండి ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్య పోచమ్మకు బుధవారం రవికుమార్ అందజేశారు.అనంతరం కల్లుగీత కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరుగకుండా నివారించేందకు సేఫ్టీ మోకులు గీత కార్మికులకు అందజేసేవిదంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కులవృత్తులను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గీత కార్మికులను మరింత అభివృద్ధి పరిచేందుకు నీరా కేంద్రాలలాంటివి ఏర్పాటు చేస్తుందని , గౌడుల అభ్యున్నతికి మద్యం దుకాణాల కేటాయింపుల్లో 15శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు తదితరులు ఉన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్ధిక సహాయం

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కీ.శే. పేరం గంగమ్మ పేరం బక్కయ్య జ్ఞాపకర్థం వారి కుమారుడు పేరం కిషన్ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఎనిమిది నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ గజ్జెల శంకర్, బిఆర్ఎస్ నాయకులు గసికంటి కుమార్, దీకొండ రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు దీకొండ సాగర్, గ్రామస్తులు దీకొండ పొచమల్లయ్య, కిష్టయ్య, చంద్రయ్య, హరిష్, శంకర్, బొల్లి మహేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో ఎదుగుదల ఉంటుంది

**చొప్పదండి ప్రభాతవార్త:**

కిషోరా బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే ఎదుగుదల ఏర్పడుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి. రమాదేవి అన్నారు. ఈ మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని అర్నకొండ అంగన్‌వాడి కేంద్రాలలో కిషోరా బాలికలకు న్యూట్రిషన్ ఫుడ్, వ్యక్తిగత పరిశుభ్రత, ెవాల్ప్‌లైన్ మిషన్ వాత్సల్య తదితర అంశాలపై కిషోరా బాలికలకు అవగాహాన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ సోషల్ వర్కర్ కవితదేవి, ఎఎన్ఎం వెంకటేశ్వరి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు లక్ష్మి, శైలజ, అమృతమ్మ, మనీషా, సరోజనిదేవి, పలువురు కిషోరా బాలికల తల్లులు హాజరయ్యారు. అనంతరం పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు.

# పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవానికి హాజరైన బల్మూరి వెంకట్

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:**



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోచమ్మతల్లి రాచపల్లి గ్రామ ప్రజలను ఆయురారోగ్యాలతో, పాడి సంపదతో గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మూడెత్తుల మల్లేష్ యాదవ్, మూడెత్తుల కుమార్ యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో కాలిపోయిన హరితహారం మొక్కలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ స్టేజీ మిడ్ మానేర్ కాలువ దాటి రోడ్డు సమీపంలో నాటిన హరితహారం మొక్కలు గత రెండు రోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదానికి గురై కాలిపోయిన దృశ్యాలు కనిపించాయి. గత కొద్ది రోజుల కిందట నాటిన ఈ హరితహార మొక్కల సంరక్షణ, పోషణ, ట్రీ గార్డులతో చూడ ముచ్చటగా ఉన్నప్పటికి అనుకోని అగ్ని ప్రమాదానికి మొక్కలు ఆహూతి అవడం పట్ల పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు. వీటి స్థానంలో వెంటనే మరిన్ని కొత్త మొక్కల్ని నాటాలని, మరలా అగ్ని ప్రమాదం జరగకుండా కనీస జాగ్రత్తలు పాటించాలని సంబంధిత శాఖ అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

# సీనియర్ సిటిజన్స్,పెన్షనర్లకు ప్రభుత్వం భరోసా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్‌కు తెలంగాణ సర్కార్ భరోసా కల్పిస్తుందని,కేంద్రం రూపొందించిన తల్లిదండ్రుల,వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని కేంద్రమే పట్టించుకోలేదని,తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు అమలు చేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం స్థలం నిధులను,అలాగే తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు ప్రభుత్వం కేటాయించిన భవనం శిథిలావస్థకు చేరినందున అట్టి భవన మరమత్తులు,తదితర సౌకర్యాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్,సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి వెలముల ప్రకాష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు,మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ,సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి,సీనియర్ సిటిజన్స్,పెన్షనర్స్ నాయకులు మానాల కిష న్,భీమయ్య,ం ాజేశ్వర్,యూసుఫ్,ఎక్బాల్,కొయ్యడ సత్యనారా యణ,శి వానందం,రాజ్‌మోహన్ ,బుచ్చిరెడ్డి,మురళిధర్,వే ణుగోపాల్‌రావు,కమలాకర్ సింగం గంగాధర్ ,జిల్లా,డి విజన్,వ ండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను జయప్రదం చేయాలి

నేరేడుచర్లటౌన్ జూన్ 7 ప్రభాతవార్త

సూర్యపేట జిల్లాలో ఈనెల 8,9,10 తేదీలలో నిర్వహించే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను జయ ప్రదం చేయాలని సూర్యపేట జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య కోరారు. బుధవారం ఆయన నేరేడుచర్లలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను మండల అధ్యక్షుడు టి.శ్రీకాంత్‌తో కలిసి ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత ్వం ప్రతి సంవత్సరం ప్రతి జిల్లాలో నాలుగున్నర కోట్ల ఉచిత చేప పిల్లలను విడుదల చేస్తుం దని తెలిపారు. సూర్యపేట జిల్లాలో చేపల ఉత్పత్తి గతంలో కన్న 60శాతం పెరిగిందని, మత ్స ్యకార్మికుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి వాహనాలను అందించడంతోపాటు దళారీ వ్యవస్థ దూరం చేసేందుకు ఉచిత చేప పిల్లల కార్య క్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చేపలు ఆరోగ్యకరమైన ఆహారం అని,మాంసం కృత్తులనుండి దూరమై సంపూర్ణ ఆరోగ్యం కోసం చేపలు విరివిగా తినాలన్నారు. ఈ కార్యక్రమంలో వదిరాజ్ మహాసభ ప్రధాన



కార్యదర్శి పంగా బుచ్చిబాబు, మహాసభ నాయకులు పంగ శ్రీను, అలివేలు, తిక్కల రామారావు, లింగాల ఉప్పలయ ్య, పర్వత వెంకటేశ్వర్లు, చంద్రయ ్య, పోలబోయిన సాంబయ్య, పోలబోయిన గోపి, లింగాల శ్రవణ్, లింగాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి తోడ్పడతా

నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త



పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడతానని, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అవసరమైన సహాయసహకారాలను అందించడానికి కృషి చేస్తానని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్ల బాలకృష్ణ అన్నారు.బుధవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసిన ఆరుగురు విద్యార్థులు తెలంగాణ గురుకల సెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించి సీట్లు పొందిన వారికి ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయి మాట్లాడారు.వాలంటరీ టీచర్లకు 30000 రూపాయలను అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్‌ను ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మనించారు.

## సత్తమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మనోజ్

నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన తండ కుమార్ తల్లి తండ సత్తమ్మ దశదిన కర్మకు హాజరయిన చిరుమర్తి చూయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమరి ్త మనోజ్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట స్థానిక యువ నాయకులు తదితరులు ఉన్నారు.

## డిడబ్ల్యూఓ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి: కృష్ణవేణి

మిర్యాలగూడ రూరల్, జూన్ 7 ప్రభాతవార్త



మహిళా శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో ఈనెల 13న మిర్యాలగూడలో నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ధి వేడుకలు విజయవంతం చేయాలని డిడబ్ల్యూఓ కృష్ణవేణి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో జరిగే వేడుకల్లో ఇటీవల టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారి చేతి వృత్తులు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. బ్యూటిషియన్ కోర్సులు పూర్తి చేసిన మహిలు యువతులు, అంగన్‌వాడీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అమె వెంట సిడిపిఓ మమతలున్నారు.

## ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు:

కొండమల్లేపల్లి, జూన్ 7 ప్రభాతవార్త



ఎవరైనా సరే అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మహేందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం దొనియాల మాజీ ఉపసర్పంచ్ వరికుప్పల వెంకటయ్య ఆధ్వర్యంలో దొనియాల గ్రామంలోని సర్వే నంబర్ 33లో 4.39 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు ఆపాలంటూ ఎంఆర్ఓ మహేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ వెంటనే స్పందించి ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, సిబ్బందితో అక్రమ నిర్మాణాలను తొలగించారు. వినతిపత్రం అందజేసినవారు దాసరి యాదగిరి, తాళ్ల సురేష్, ఎలిమినేటి రాములు, బోడ నాగార్జున, గుణమోని మల్లేష్; దాసరి సైదులు తదితరులున్నారు.

# మద్దతుధర పెంపుపై హర్షం

నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్‌లో పండిన పంటలకు మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచడంపట్ల మాజి ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య హర్షం వ్యక్తం చేశారు.పెసర్లపై పది శాతం, వరి పంటలకు ఏడు శాతం పెంచడం అన్నదాతలకు కొద్దిగా ఊరట కలిగిస్తుందని బుధవారం ఆయన విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## అన్నీతానై అండగా నిలుస్తున్న రమేశ్ గౌడ్

నార్కట్‌పల్లి, జూన్ 7 ప్రభాతవార్త



తల్లిదండ్రులను కోల్పోయి తాత దగ్గర ఉంటూ విద్యను అభ్యసిస్తూ ఉన్నత చదువులు చదవాలని కోరుతూ కఠినంగా పరిశ్రమిస్తున్న మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సత్తయ్య మనవడు ఓరుగంటి మణికి అన్నీ తానై అన్నగా అండగుండి చూసుకుంటున్నారు యువనేత మాదగోని రమేశ్ గౌడ్.ఇటీవలి నిర్వహించిన గురుకుల అర్హత పరీక్ష దరఖాస్తు నుండి నేడు గురుకులంలో చేరడం వరకు అన్నతానై చూసుకున్నారు.బుధవారం గురుకుల పాటశాలలో సంబంధిత ధృవపత్రాలను అందజేసి మణిని గురుకుల ంలో చేర్పించారు.మణి ఉన్నత విద్యకు కూడా అండగా ఉంటానని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ యువకులు వాడపల్లి నవీన్, తదితరులు పాల్గొయన్నారు.

## అంగన్వాడీలో చిన్నారులకు ఆటపాటలతో విద్య

మాడ్గులపల్లి, జూన్ 7 ప్రభాతవార్త



తెంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించడం జరుపుతుందని ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు అగామోత్కూరు సెక్టార్ సూపర్‌వైజర్ రజిని అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు దేవతలబావిగూడెం అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారుతి వెంకటరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల నుంచి ఆరుఏళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేరి ్పంచాలని కోరారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్య, పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుర్రం విజయభాస్కర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు వడ్డే సరిత, చింతమల్ల వెంకటమ్మతోపాటు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

చండూరు,7జూన్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ కేంద్రంలోని హైద్రాబాద్‌రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ అధ్యక్షులు వడ్డేపల్లి బాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభిమానులు , కార్యకర్తలు, క్రియాశీలక సభ్యులు,వివద హోదాలలో ఉన్న నాయకులు హాజరుకావాలని ఆయన అన్నారు.

# తెలంగాణ అవతరణ అనంతరం సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు

- మానేరు రివర్ ఫ్రంట్‌తో టూరిస్ట్ హబ్‌గా మారనున్న కరీంనగర్
- కాళేశ్వరం ప్రాజెక్టుతో జలకళను సంతరించుకున్న చెరువులు
- రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషన్‌రావుకు సన్మానం
- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని వి కన్వేన్షన్ హాల్‌లో నిర్వహించిన సాగునీటి దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 ఏళ్లలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, సాగునీటి రంగంలో ఎంతో అభివృద్ధి సాధించామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. 410 కోట్లతో జిల్లాకు తలమాణికంగా నిర్మిస్తున్న మానేరు రివర్ ఫ్రంట్ ఇరువైపుల లోయర్ ప్రామినెడ్, అప్పర్ ప్రామినెడ్‌లు, పార్కులు, ప్రపంచంలోనే అతిపెద్ద వాటర్ ఫౌంటెన్, థీమ్ పార్కులు, మ్యూజికల్ ఫౌంటెఎన్, ఆటస్థలాలు, గార్డెన్, స్పీడ్ బోట్లు, క్రోజ్ బోట్లతో కరీంనగర్ జిల్లా టూరిస్ట్ హబ్‌గా ఎదగనుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు, తరువాత తాను స్వయంగా చూసిన అనుభవాలను గురించి వివరించారు. 2009-10లో మహారాష్ట్రాకు చెదిన సిరోంచ నుండి కాళేశ్వరానికి చేరుకోవాలంటే వర్షాకాలం మినహా అన్ని రోజులలో సిరోంచ వరకు జీప్‌లో వెళ్లి అక్కడి నుండి బోట్ ద్వారా కాళేశ్వరం చేరుకోవాల్సి వచ్చేదని, ఇక సిరొంచ నుండి హైదరాబాద్ రావాలంటే సిరొంచ నుండి చంద్రాపూర్ మీదుగా ఆసిఫాబాద్ చేరుకుని అక్కడి నుండి హైదరాబాద్ చేరుకోవాల్సి వచ్చేదని, ఈ ఒక్క ప్రయాణానికే దాదాపు 9 నుండి 10 గంటల సమయం పట్టేన్నారు. ప్రస్తుతం సిరొంచ నుండి కాళేశ్వరం మీదుగా హైదరాబాదుకు కేవలం 4 గంటల్లో చేరుకుంటున్నామన్నారు. ఈ మార్పు కేవలం 8 ఎళ్ల కాలంలోనే సంబవించిందన్నారు. కాళేవ్వరం ప్రాజెక్ట నిర్మాణాన్ని చేపట్టడంతో వర్షాకాలం మినహా మిగిలిన అన్ని కాలాల్లో అడుగంటిపోయిన భూగర్భ జాలాలతో బ్లాక్ జోన్‌గా ప్రకటించబడిన ప్రాంతాలు ఇప్పుడు 365 రోజులు 24 గంటల నీటి వసతితో ఉన్నాయన్నారు. పత్తి, మొక్కజొన్నను పండించే రైతుల కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కూరగాయాలును పండిస్తు అధికంగా లాభాలను అర్జిస్తున్నారని, గతంలో 4లక్షలు పలికిన కాళేశ్వరం ప్రాజెక్టుతో అమాంతం పెరిగి 20 నుండి 25 లక్షలకు చేరిందన్నారు. తెలంగాణ మాదిరి ఇరిగేషన్ ప్రాజెక్టులు మరే ఎక్కడా రాష్ట్రంలోను లేవన్నారు. పదేళ్లలో ఇంతపెద్ద స్థాయిలో ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టిన ఎకైక రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనని కొనియాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట కొరకు ల్యాండ్ అక్విటేషన్ పనులను కేవలం 6 నెలల్లో పూర్తిచేసి ఇరిగేషన్ శాఖకు భూములను అందించడం జరిగిందని, ఇదే మరో చోటైతే రెండు నుండి మూడు సంవత్సరాల కాలం పట్టేదన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఇంజనీర్‌గా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్న ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణ్‌ను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్‌రావు, సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, పిఎసి చైర్మన్ సురేందర్, ఇరిగేషన్ ఎస్ఈ శివప్రసాద్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, కరీంనగర్ ఎంపీపీ టి.లక్ష్మయ్య, కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత, జడ్పిటీసీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు అంగారిక టౌన్ షిప్

# ప్లాట్ల వేలం

- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** అంగారిక టౌన్ షిప్ 4వ విడత ప్లాట్ల ప్రత్యక్ష వేలమును గురువారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. తిమ్మాపూర్ మండలం మహత్మనగర్‌లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండలంలో అంగారిక టౌన్ షిప్ 75 ప్లాట్ల అమ్మకం ప్రక్రియను వేలం ద్వారా జూన్ 8 గురువారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. డిటిసిపిచే అనుమతి పొందిన ప్లాట్ల వేలం లో నివాస స్థలం ప్లాట్‌లకు చదరనపు గజానికి నివాస స్థలం 6 వేలు, వాణిజ్యస్థలం చదరపు గజానికి 8వేల చొప్పున వేలుగా నిర్ణయించడం జరిగిందని, ఈ వేలంలో పాల్గొనదలచిన వారు దరఖాస్తుతో పాటు ధరావత్తు సొమ్ము, డిస్ట్రిక్ట్ కలెక్టర్ కరీంనగర్, రాజీవ్ స్వగృహ పేరున(ఈఎండి) 10వలే డిడిని, పాత రాజీవ్ స్వగృహ దరఖాస్తుదారులు ఈ-సేవ రసీదును, ఏవేని రెండు ఐడెంటి ప్రూఫ్స్‌లను సుడా కార్యాలయంలో అందజేసి టోకెన్ పొందాలన్నారు. వేలంలో ప్లాట్ తీసుకున్న వారు పూర్తి సొమ్మును 7 రోజుల లోపు 33 శాతం, 45 రోజుల లోపు 33 శాతం, 99 రోజుల లోపు 33 శాతం చెల్లించాలన్నారు. పూర్తి సొమ్మును నెలలోపు చెల్లించి నట్లయితే 2 శాతం డిస్కౌంట్ సౌలభ్యం కలదని కలెక్టర్ తెలిపారు.




# కరెంటోళ్లకు కనిపిస్తాలేదా..!

-పొలాల్లో కూలిన కరెంట్ స్తంభాలు,
-మూలవాగు కాల్వలో పడిన ట్రాన్స్‌ఫార్మర్
-మరమ్మతులకు ముందుకు రాని సెస్ అధికారులు
-ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా పట్టించుకోని వైనం
-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించాలంటున్న రైతులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** రబీలో కూలిన ట్రాన్స్‌ఫార్మర్‌లు, కరెంట్ స్తంభాలను మరమ్మతు చేసేందుకు ఖరీఫ్ సీజన్ వచ్చిన కరెంటోళ్లకు కనిపించడం లేదు. మరో రెండు రోజులైతే మృగశిర కార్తె ప్రారంభమైతే చాలు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. అలాంటిది నెలల తరబడి పొలాల్లోనే కరెంట్ స్తంభాలు కూలిన,మూలవాగు కాల్వలో ట్రాన్స్‌ఫార్మర్ పడి ఉన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. రైతులకు నాణ్యమైనా కరెంట్‌ను అందించడంలో సెస్ అధికారులు, పాలకులు ముందు ఉంటామని ప్రకటనలు చేస్తున్నప్పటికి, క్షేత్రస్థాయిలో పనులు కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో కొద్ది రోజుల క్రితం పొలాల్లో కరెంట్ స్తంబాలు, ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోయాయి. వాటిని మరమ్మతులు చేయాలని రైతులు సెస్ అధికారులను వేడుకున్న పట్టించుకున్న పాపాపోవడం లేదు. మరో వారం రోజుల్లో వ్యవసాయ పనులు చేసేందుకు సన్నద్ధం అవుతున్న రైతులకు, పొలాల్లో కరెంట్ స్తంభాలు పడి ఉండడంతో పనులు ఏట్లా చేసుకోవాలనే దిగాలు వెంటాడుతోంది. ఈదురు గాలులకు పడిపోయిన కరెంట్ స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయకుండా అధికారులు వదిలివేయడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే మండలంలో కరెంట్ మోటర్ల దొంగల భయం వెంటాడుతోంది. విలువైనా కరెంట్ సామాగ్రి పొలాల్లో పడి ఉండగా, వాటిని ఎవరైనా ఎత్తుకెళ్లుతారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైతులు పండించిన పంటను మిల్లులకు తరలించేందుకు తంటాలు పడుతున్న రైతులకు, పొలాల్లో కరెంట్ స్తంభాలు పడి ఉండడం మరింతా ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకోని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్,కరెంట్ స్తంభాలకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# గ్రూప్ I ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లాలో 17 పరీక్ష కేంద్రాలు...144 సెక్షన్ అమలు
- పరీక్షలకు హాజరు కానున్న 4 వేల 261 మంది
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 07, ప్రభాతవార్త:** ఈ నెల 11న జిల్లాలో జరిగే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణపై 17 మంది లైసెన్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 11న జిల్లాలో నిర్వహించనున్న 17 పరీక్ష కేంద్రాల్లో 4 వేల 261 మంది అభ్యర్థులు గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు తాగునీరు సదుపాయం, సిసి కెమెరాలు, లైటింగ్ తదితర వసతులను కల్పించాలని తెలిపారు. గ్రూప్ 1 పోస్టుల నియమాక ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థులు విదిగా తమతో హాల్‌టికెట్లు తెచ్చువాలని, సెల్‌ఫోనులు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదన్నారు. ఈ నెల 11న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఎంటి గంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 8.30 గంటల నుంచి 10.15 గంటల వరకు కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించడం జరుగుతుందని ఆ తరువాత వచ్చిన వారిని పరీక్ష కేంద్రం లోకి అనుమతించడం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు చీఫ్ సూపరిండెంట్‌లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ కరుణాకర్, పట్టణ సిఐ అనిల్ కుమార్, 17 మంది లైసెన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం, హుజూరాబాద్ టౌన్, రూరల్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364